సంపుటి 31 సంచిక 111 అక్టోబర్ 2018

*పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి*



**అయి గిరినందిని నందిత మోదిని విశ్వవినోదిని నందినుతే**

**గిరివరవింధ్య శిరోధినివాసిని విష్ణువిలాసిని జిష్ణునుతే**

**భగవతి హే శితికంఠకుటుంబిని భూరికుటుంబిని భూరికృతే**

**జయ జయ హే మహిషాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుతే**

## విషయ సూచిక


సంపాదకీయం – విజయ మాధవి గొల్లపూడి........................................................................................ 2

సెక్రెటరీ రిపోర్ట్ – సతీష్ వరదరాజ.............................................................................................. 3


## శీర్షికలు


సాయితో సాయి బా.ని.స. – త్యాగరాజు ఆత్రేయపురపు ........................................................................ 6

జగద్గురువులు – మధు మద్దాలి.................................................................................................... 11

తెలుగు వ్యాకరణం – కట్టుపల్లి ప్రసాద్.......................................................................................... 16

ఆవేశాలే మానవ జీవితాలకు అనర్థాలు - అమరనాథ్ జగర్లపూడి.................................................................. 26

వైద్య జ్యోతిష్యం - పి.వి.ఎల్.కె. ప్రసాద్ ......................................................................................... 29

లేచినవేళ - పెయ్యేటి రంగారావు.................................................................................................. 40

వడ్లగింజలో బియ్యపుగింజ - పెయ్యేటి శ్రీదేవి................................................................................... 42

ఉపాధ్యాయుడు - శ్రీధర ఉషాశ్రీదేవి............................................................................................... 50

గుండెనింపేది మాట గుండెకోసేదీ మాటే - తమిరిశ జానకి.......................................................................... 51

Telugu Association Inc.
PO Box -1382, Parramatta, NSW 2124
ABN : 56 303 933 034
www.sydneytelugu.org
పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి!

email: vahini@sydneytelugu.org

| ఎడిటర్ | అసోసియేట్ ఎడిటర్ | వెబ్ అడ్మిన్ |
|---|---|---|
| విజయ మాధవి గొల్లపూడి | సాయి లక్ష్మీనారాయణ గొల్లపూడి | అపర్ణ సుసర్ల |

# సంపాదకీయం

తెలుగు వాహిని పాఠకలోకానికి శుభవందనాలతో అక్టోబర్ మాసపత్రిక మీ ముందుంచుతున్నాము. కాలం ఎంతో వేగంగా ముందుకు దూసుకుపోతోంది. గడచిన కాలం వెనుకకు తీసుకు రాలేము. భవిష్యత్తు కాలం గురించి అతిగాను ఊహించలేము. ప్రస్తుత క్షణం చేతిలో ఉన్నది అత్యంత విలువైనది. ఆ క్షణం సద్వినియోగం చేసుకోగలిగితే అదే పదివేలు. సప్తసముద్రాలు, ఎల్లలు దాటి ఈ ఆస్ట్రేలియా ఖండంలో మనుగడ సాగిస్తూ తెలుగుతనాన్ని చాటుకోడానికి, సాహిత్యపు విలువలు మరుగున పడిపోకుండా, ఆధ్యాత్మికంగా ఋషులు అందించిన వేదాలలోని సారాన్ని, కథలను అందించే మాధ్యమం తెలుగువారి వాహిని మాసపత్రిక. మనలో ప్రతిఒక్కరు, ఉద్యోగం, కుటుంబం, పిల్లలు, చదువులు, వారాంతంలో జరిగే విందులు, వినోదాలతో ఎంతో బిజీగా ఉంటారని తెలుసు. మీ బిజీ ప్రణాళికలో వాహిని పఠనం, రచన వ్యాసంగాన్ని కూడా చేర్చుకోగలరని ఆశిస్తున్నాము. మీలోని ఆలోచనాతరంగాలకు, భావానల వెల్లువలకు ఒక రూపకల్పన చేయగల సత్తా తప్పకుండా మీలో దాగి ఉంది. కాగితానికి, కలానికి మధ్య దూరం తొలగించండి. చక్కని తెలుగు పదాలతో మీరు రచనలు ప్రారంభించండి. వాహినికి మీ రచనలు పంపండి. అలాగే వాహిని చదువుతున్నపుడు మీకు కలిగే స్పందనలను కూడా మాకు తెలియచేయండి.

ఈ నెలలో మన సిడ్నీలో జరుగున్న శ్రీ షిర్డీ బాబా వేడుకల వివరాలను ఇచ్చాము. ఈ అక్టోబర్ లో శరన్నవరాత్రి పర్వదినములు 10 వ తేదీ నుండి ప్రారంభమవుతున్నాయి. వాహిని తెలుగు పాఠకులందరికీ, రచయితలకు మరియు ప్రకటనదారులకు విజయదశమి పండుగ శుభాకాంక్షలు. ఈ విజయదశమి మీ అందరిలో నూతన ఉత్సాహాన్ని నింపుతూ, మీరు చేపట్టే కార్యక్రమాలు అన్నీ విజయవంతం కావాలని ఆశిస్తున్నాము.

వాహిని మాసపత్రిక పూర్తిగా చదవండి, మీ సన్నిహితులచేత కూడా చదివించండి. ప్రస్తుతానికి మీనుంచి శెలవు తీసుకుంటూ........

ఇట్లు
మీ శ్రేయోభిలాషి,
విజయమాధవి గొల్లపూడి
0438293687
vahini@sydneytelugu.org

## ఎక్జిక్యుటివ్ కమిటీ


ప్రెసిడెంట్: శ్రీనివాసరావు కూచి
0413 362 797


వైస్ ప్రెసిడెంట్: గోపాల్ గట్టిగంటి
0433 333 585


సెక్రెటరీ: సతీష్ వరదరాజు
0408 469 758


ట్రేసరర్: శ్రీని పిల్లమట్టి
0452 025 666


కమిటీ మెంబర్: మూర్తి ఓలేటి
0402 137 475


కమిటీ మెంబర్: రమేష్ మన్నె
0401 507 409


కమిటీ మెంబర్: కేశవ ప్రతి
0433 176 082

## సబ్ కమిటీలు



వాణి కన్వీనర్ : సారధి మోటమర్రి
0430 002 130


వాహిని ఎడిటర్:
విజయ గొల్లపూడి 0438 293 687


తెలుగు స్కూల్ కోఆర్డినేటర్
మల్లిక్ రాచకొండ 0431 680 092


వనితా మండలి కోఆర్డినేటర్
శోభ వెన్నలకంటి - 8901 3636


వెబ్ అడ్మిన్ : అపర్ణ సుసర్ల
0400 031 546



సిడ్నీ తెలుగు సీనియర్స్ కోఆర్డినేటర్
రవి సీతంరాజు

## UIA మెంబర్


శ్రీని పిల్లమట్టి
0452 025 666

## ఫైనాన్సియల్ అడ్వైసరి కమిటీ (FAC)


మూర్తి పోతుకూచి


శ్రీనాధ్ ఖండవల్లి


సుందరం రాచకొండ


ఆడిటర్
మధు వెన్నెలకంటి


పబ్లిక్ ఆఫీసర్
రవి సీతంరాజు

# SECRETARY REPORT

Dear respected STA members,

Welcome to the September edition of the Secretary's Report.


The EC has now finalised finances for the 2017-2018 financial year and auditing has been completed. Finance statements for year 2017-18 have been sent to all life members where we have email addresses. If anyone has not received one, please contact me or any EC member.

**Community Lord Vinayaka Idol making workshop**

Like every year, EC has successfully organised and conducted Idol making workshops across 4 Telugu Schools on Sunday 09/09/2018. Telugu Badi kids, their siblings, teachers, parents and community members participated. Like always services of our volunteers are very valuable and commendable in making these workshops a success. EC would like to thank all of our volunteers, teachers and Badi convenors.

**జొన్నవిత్తుల గారితో సరదా సరదా సాయంకాలం on 18/09/2018, at Marden High School.**

The evening with Jonnavithula (JV) garu started with light refreshments from 6:30pm. More than 80 community members attended this event. The program commenced with a prayer song by Dr Padma Mallela garu, and Saradhi Motamarri garu briefly explained the program schedule and introduced JV garu. Jonnavittula gari's fun-filled event went smoothly uninterrupted until 10:15pm and was enjoyed by everyone. STA EC honoured JV garu with memento, shawl and flower bouquet.




STA EC commends and expresses sincere thanks to Saradhi Motamarri garu for co-ordinating this event and making it very successful.

Like always, our volunteers are our strength and success for the event and STA EC express sincere gratitude to all volunteers involved, namely Dr. Padma Mallela garu, Venkat Tallapragada garu, Sadashiv garu, Vara Prasad Pola garu, Jypthi Lolla garu, Ravi Danthurthi garu, Aparna Peddibhotla garu, Madhavi Mudunuri garu, Raja Tallapragada garu, Vani Motamarri garu, Vanisree Varada Raju garu, Aruna Nimmagadda garu, Mallika Sanagapalli garu, Jaya Vutukuri garu, Saritha Janagama garu, Madhu Byreddy garu and many more. We extend this gratitute to all of our wonderful community members who attended and supported this event.

Once again thank you all participants.

## Upcoming Events

### దీపావళి 2018

EC has pencilled in 2018 దీపావళి event to be held on 10th of November and we cordially request all members to mark this date in your calendar. The new EC will take over after AGM and continue the effort to make the దీపావళి event a grand success.

EC requests our local talent participation in this దీపావళి event. Please direct all interests to STA secretary on secretary@sydneytelugu.org or contact any STA EC members for more details.

Best Regards,

Sateesh Babu Varada Raju

Secretary, Sydney Telugu Association Inc.

❖❖❖❖❖

**Vahini**

**వాహినికి మీ రచనలు పంపడానికి, సూచనలు, స్పందనలు తెలుపడానికి మీరు పంపవలసిన మా చిరునామా - vahini@sydneytelugu.org**

Newsletter of Telugu Association Inc., Sydney published in

*Telugu*,

The second largest language spoken in India

❖❖❖❖❖

తెలుగు వాణి వ్యాపార ప్రకటనలికి కాని, ప్రోగ్రాం గురించి మీ అభిప్రాయాన్ని కాని, తెలుగు వాణి లో పాల్గొనడానికి కాని తెలుగు వాణి కన్వీనర్ సారధి మోటమర్రి గారిని 0430 022 130 మీద గాని లేదా email vani@sydneytelugu.org ద్వారా గాని సంప్రదించండి. మీరు తెలుగు వాణిని రేడియో 98.5FM ద్వారా ప్రతి శనివారము 8:30AM నుంచి 10:30AM(AEST) వరకు వినవచ్చును. అలాగే ప్రపంచంలో ఉన్న సిడ్నీ తెలుగు వాణి శ్రోతలు ఆ సమయంలో http://www.2000fm.com/ ద్వారా వినవచ్చును.

❖❖❖❖❖




❖❖❖❖❖

# ఆధ్యాత్మిక మార్గములో ప్రయాణముపై సాయిబానిస ఆలోచనలు- 6

- అనువాదం శ్రీ త్యాగరాజు ఆత్రేయపురపు, హైద్రాబాద్



సాయితో సాయిబానిస అనుభవాలు - 6

శ్రీ సాయి సచ్చరిత్రలో సాయి, యిద్దరు విద్యార్ధులను ఎలా దీవించారో, వారు పరీక్షలో విజయం సాధించేలా ఎలా అనుగ్రహించారో ఒక్కసారి పునశ్చరణ చేసుకుందాము. బాబూ తెండూల్ కర్ జ్యోతిష్కులు చెప్పిన మాటలని విని ఖిన్నుడయి వైద్య శాస్త్ర పరీక్షకు వెళ్ళకూడదని నిశ్చయించుకున్నప్పుడు తన తల్లి ద్వారా బాబా ఆదేశాలను, ఆశీర్వచనాలనూ స్వీకరించి పరీక్షలో ఉత్తీర్ణుడైన సంగతి మరియు న్యాయశాస్త్ర పరీక్షలో షేవడే అనే విద్యార్ధి బాబా ఆశీర్వచనాలతో విజయము సాధించిన విషయము మనందరికీ తెలిసినదే.

ఇటువంటి సంఘటనలే నా జీవితములో కూడా జరిగినవి. ఆ విషయాలను మీకిప్పుడు తెలియపరుస్తాను.

అది 1990 వ సంవత్సరము అక్టోబరు నెల. భారత ప్రభుత్వం వారు నిర్వహిస్తున్న శాఖాపరమైన పదోన్నతికి మద్రాసులో జరగబోయే పరీక్షలకు వెళ్ళాను. ఆ పరీక్ష రోజు ఉదయము మానసిక ఆందోళనతో అక్కడ అతిధి గృహ ప్రాంగణములోని ఒక చెట్టుకింద కూర్చుని నా పరీక్షలో విజయాన్ని ప్రసాదించమని బాబాని వేడుకుంటూ, ఒకసందేశమును ప్రసాదించమని కళ్ళు మూసుకుని సాయి సచ్చరిత్రలో ఒక పేజీ తెరవగా 45 వ అధ్యాయం 374 వ పేజీలోని వాక్యములు నాకు ధైర్యాన్ని ప్రసాదించాయి. ఆ వాక్యాలని నేను మీకిప్పుడు తెలియపర్తుస్తున్నాను. "ఇక పొమ్ము, నీవు క్షేమమును పొందెదవు, భయమునకు గాని ఆందోళనకు గాని కారణము లేదు. శ్యామాకు పట్టుపంచె ఒకటి దానము చేయుము. దాని వల్ల నీవు మేలు పొందెదవు. " ఈ వాక్యములు చదువుతున్న సమయములో చెట్టు మీద కోయల కూత నన్నాకర్షించింది. ఆ కోయిల తెల్లటి శరీరము, నల్లటి మెడ కలిగి ఉండి నాలో ఆశ్చర్యము కలిగించింది. శ్రీసాయినాధులవారు

తెల్లటి కోయిల రూపములో వచ్చి నన్ను ఆశీర్వదిస్తున్నారని భావించాను. ఆ ధైర్యముతో పరీక్ష వ్రాసి ప్రధమ శ్రేణిలో విజయాన్ని సాధించాను.

మరలా 1997 సంవత్సరం అక్టోబరు నెల, తిరిగి శాఖా పరమైన పదోన్నతి కోసం జరిగే పరీక్షకు బొంబాయిలోని మా ప్రధాన కార్యాలయానికి వెళ్ళాను. నాకు తక్కువ విద్యార్హత ఉన్నా, ఎక్కువ సీనియరిటీ ఉండటం చేత, ఆ పరీక్ష రాయడానికి అర్హత పొందాను. కాని అక్కడికి వచ్చిన ఇతర అభ్యర్థులందరూ నా కన్న వయసులో చిన్నవారు, మరియు విద్యార్హతలు ఎక్కువగా కలిగినవారు. వారితో నేను పోటీ చేయగలనా అనే భయంతో సాయిని ప్రార్థించి కళ్ళు మూసుకుని సాయి సచ్చరిత్రలో ఒక పేజీ తెరిచాను. ఆశ్చర్యము 45 వ అధ్యాయము 374 వ పేజీ "ఇక పొమ్ము, నీవు క్షేమమును పొందెదవు, భయమునకు గాని ఆందోళనకు గాని కారణము లేదు. శ్యామాకు పట్టుపంచె ఒకటి దానముచేయుము. దాని వల్ల నీవు మేలు పొందెదవు."

అదే సమయములో శ్రీ సాయి ఒక పావురము రూపములో నేను కూర్చున్న టేబులు మీద వాలి మూడుసార్లు కూతకూసి నన్ను ఆశీర్వదించి యెగిరి వెళ్ళిపోయారు. ఈ సంఘటనతో బాబా ఆశీర్వచనాలు ఉన్నాయనే ధైర్యముతో పరీక్షవ్రాసి తిరిగి విజయాన్ని సాధించాను.

ఈ రెండు సంఘటనలను తలచుకున్నప్పుడెల్లా సాయినాధుల వారిపై ప్రేమతో వారి పాదాలను ముద్దు పెట్టుకుని నాకృతజ్ఞతలు ఎల్లప్పుడూ తెలియచేసుకుంటున్నాను.

నాకు కలిగిన అనుభవాలు మాదిరిగా ప్రతీవారికి తమ తమ అనుభవాలు ఉంటాయని నాకు తెలుసు.

(ఇంకా ఉన్నాయి)

(సర్వం శ్రీసాయినాధార్పణమస్తు)

జై సాయిరామ్


❖❖❖❖❖

www.indausimmigration.com
INDAUS IMMIGRATION
Immigration Professionals....Since 2003

❖❖❖❖❖


Grand
Shobha Yatra
on the occasion of
100 Years of
SHIRDI SAI BABA
MAHASAMADHI
1918 - 2018
100 YEARS OF
SHIRDI SAIBABA MAHA SAMADHI
SYDNEY SAI MANDIR-REGENTS PARK
Programme on
20th October 2018
शिवगर्जना
SHIVAGARJANA
SYDNEY
7.00am to 9.00am : Pada Yatra from Strathfield Temple to Regents Park Temple along with Baba murti/photo
9.30am to 11.00am : Shobha Yatra for Sri Sai Baba on Horse Chariot from beginning of Rose Crescent (Near Regents Park Railway Station) along with Shiva Garjana Group
11.00am to 12.00noon : Welcoming Baba into Regents Park Temple and darshan in Dwarakamayi
12.00noon : Madhyan Aarti followed by Maha Prasadam
1.00pm to 8.00pm : Cultural Event, Music, Dance program by resident and artists from India based on Baba and his teachings
8.30pm : Shej Aarti followed by Maha Prasadam
25 Rose Crescent, Regents Park NSW 2143
shirdisai.org.au
saimandir@gmail.com
1300 524 724


20th Oct – Saturday
7.00 – 9.00 am : Padayatra from Strathfield temple to Rose Crescent, Regents Park
9.00 – 11.00 am : Shobha Yatra on Horse chariot - from start of Rose Crescent till Baba temple
Followed by full day of events till Shej Arati
CONTACT US
ADDRESS
25 Rose Crescent,
Regents Park NSW 2143
WEBSITE
shirdisai.org.au
EMAIL
saimandir@gmail.com
CONTACT
1300 524 724
1918 - 2018
100 YEARS OF
SHIRDI SAIBABA MAHA SAMADHI
SYDNEY SAI MANDIR-REGENTS PARK
SHOBHA
Yatra
20th October


kalabharathi performing arts
vempati narthanam
an exposition of Kuchipudi dance choreographies
Maharajah Swathi Thirunal
Sri Narayana Theertha
Sri Ravishankar Vempati
Gopalakrishna Bharathiya
...and other musical maestros
November 17th 2018
The Independent Theatre
North Sydney
Book online
www.kalabharathiperformingarts.com

# వాహిని విజేతలు

**ఈ నెల వాహిని మాసపత్రిక విజేతలు:**

**శ్రీమతి విజయ చావలి**

**శ్రీ అమర్ నాథ్ జాగర్లపూడి**

**విజేతలకు e-book బహుమతిగా పంపబడుతుంది.**

**నవంబర్ నెల సంచికకు రచనలు/సందేశాలు పంపినవారిలో ఇద్దర్ని లాటరీ ద్వారా ఎంపిక చేసి వారికి e-book బహుమతిగా అందచేయబడుతుంది.**

## పాఠకుల స్పందన

సెప్టెంబర్ వాహిని సర్వాంగ సుందరం గా వుంది . వాహిని సంపాదక వర్గానికి అభినందలు.

శ్రీమతి చావలి విజయ, సిడ్నీ






# జగద్గురువులు

||సదాశివ సమారంభాం వ్యాస శంకర మాధ్యమం, అస్మదాచార్య పర్యంతాం వందే గురు పరంపరాం ||

||గురవే సర్వ లోకనం భిషజే భవరోగినాం, నిధయే సర్వ విద్యానాం దక్షిణామూర్తయే నమః||

||శ్రీ గురుభ్యోన్నమః||

- శ్రీ మధు మద్దాలి, సిడ్నీ

శ్రీ శంకరులు శిష్యులతో మండన మిశ్రుని భవనానికి వెళ్ళారు. అక్కడ పండితులతో కుడి ఉభయ భారతి ని సభ అధ్యక్షురాలిగా నియమించి శంకరులు తాము మొదట తన మతం గురించి ఉపన్యసించదలచి, "పండిత మండన మిశ్ర!, ఉపనిషత్తుల ప్రమాణంగా అద్వైత సిద్ధాంతాన్ని ప్రతిష్ఠించు తన వాదనల వలన తాము అపజయాన్ని పొందితే కాషాయవస్త్రములు తొలగించి తెల్లని వస్త్రములు ధరించి నీకు శిష్యరికం చేసెదను, జయాపజయాలు నిర్ణయించుటకు ఉభయ భారతి ప్రమాణము", అని ప్రతిజ్ఞ చేసెను. అప్పుడు మండన మిశ్రుడు "శంకరయతీంద్ర శ్రుతి ప్రమాణంగా పూర్వ మీమాంస సిద్ధాంత వాదనల వలన అపజయాన్ని పొందితే సన్యాసం స్వీకరించి కాషాయ వస్త్రము ధరించెద" అని ప్రతిజ్ఞ చేసెను. ఉభయ భారతి అధ్యక్ష స్థానంలో ఉండటానికి సమ్మతించెను. ఎందరో పండితులే కాక ఆకాశంలో దేవతలు శివ స్వరూపుడైన శంకరునికి బ్రహ్మ అవతారమైన మండన మిశ్రుని మధ్య జరిగే వాద ప్రతివాదనలు శ్రవణానందముగా వింటున్నారు.

ఉభయ భారతి శంకరులకు మండన మిశ్రునకు ఒక కంఠ మాలనిచ్చి, ఓడిన వారి మాల వాడిపోవునని చెప్పి గృహ యజమానికి భోజనము, యాతికి భిక్ష తయారు చేయుటకు గృహమునకు వెళ్లెను. వాదన ఆరు రోజులు గడిచిన తరువాత మండన మిశ్రుని మెడలో మాల వాడిపోయెను. మండన మిశ్రుడు తన వాదనలు ఓడిపోయినందుకు బాధ లేదని, జైమిని మహర్షి సిద్ధాంతము అపహాస్యం పాలైనందుకు బాధపడుతున్నానని చెప్పగా శ్రీ శంకరులు, జైమిని వాక్కుల సారాంశమును వివరించగా, మండన మిశ్రుడు, ఉభయభారతి, పండితులు అందరూ ఆనందించిరి.
కృతయుగంలో కపిల మహాముని త్రేతాయుగములో దత్తాత్రేయులు ద్వాపరయుగములో వ్యాసభగవానులు కలియుగములో శంకరులు జ్ఞాన మార్గ ప్రధాన గురువులు.

మండన మిశ్రుడు, లోకోద్ధరణకు అవతరించిన పరమేశ్వరుడిగా శంకరులను గుర్తించి, ఈ సంసారమనే మాయలో పడి వారితో దీర్ఘ వాదన చేసినందుకు మన్నింపమని శంకరుల పాదములను ఆశ్రయించెను.శంకరులు మండనమిశ్రుని అనుగ్రహించి ఉభయ భారతి వైపు చూసెను. అప్పుడు ఉభయభారతి అర్ధాంగి అంటే సగ భాగము కావున నన్ను కూడా వాదనలో గెలిచినచో సంపూర్ణ విజయము పొందెదవు అని నేను సాక్షాత్తు వాగ్దేవి అంశతో జన్మించాను. ఉభయభారతి కి శంకరుల కి మధ్య వాదన 17 రోజులు జరిగినది. ఉభయభారతి, శంకరులు ఆజన్మ బ్రహ్మచారి, సన్యాసి కనుక, మన్మధ శాస్త్ర పరిజ్ఞానం లేనివారు కాబట్టి, ఆ విషయంలో ఆయనను జయించవచ్చునని భావించి ఆ శాస్త్రమునకు సంబంధించిన ప్రశ్నలు వేయ సాగేను. కామశాస్త్ర విషయములను తెలుసుకొనుటకు శంకరులు ఉభయభారతిని ఒక నెల గడువు అడిగెను.

శ్రీ శంకరులు మాహిష్మతి నగరము నుండి శిష్యులతో గగనమార్గమున వెళుతూ యోగ దృష్టితో, ప్రాణం పోయిన రాజుని చూసెను. ఆ రాజు పేరు అమరుడు వేటకు వెళ్లి మరణించెను అతని కుమారుని రాజుగా చేసి తిరిగి వచ్చి ఉభయభారతి

గెలిచేదనని అనగా, పద్మపాదుడు గురువుకు నమస్కరించి మీకూ తెలిసినదే , స్త్రీ సాన్నిత్యం ఎటువంటి వారినైనా మార్చివేస్తుంది , యతి ధర్మానికి ముప్పువాటిల్లే ఉపద్రవం ఉన్నది అని అనగా శంకరులు, "పద్మపాద నీవు చెప్పినది సత్యమే, కానీ గోపికలతో విహరించిన కృష్ణుని వలే నాకు కోరిక ఏమిటి అంతేకాక "వజ్రోలి" అనే యోగ ప్రక్రియ చేత బ్రహ్మచర్య వ్రత భంగము లేకుండా రక్షించుకొనగలను, కోరికలకు కారణమైన సంకల్పమే లేనప్పుడు బంధములు ఎక్కడ ఉంటివి?", అని అనెను.

శంకరులు శిష్యులతో నా కార్యము పూర్తి చేసుకుని వచ్చువరకు నా శరీరమును కాపాడుతూ ఇక్కడే ఉండండి, అని సెలవిచ్చి యోగశక్తితో 17 తత్వములు గల సూక్ష్మ శరీరంతో రాజు శరీరంలో శంకరులు ప్రవేశించెను. గురువులు వస్తానన్న గడువు పూర్తి కావటం చేత శిష్యులు విచారంగా ఉండి ఏమి చేయుటకు తోచక గురు ప్రార్ధన చేస్తూ, గురువులు ఏ దేశంలో ఉన్నా మనం గుర్తించవచ్చు, అని వెదక నారంభించెను. ఇంతలో రాజు శరీరము నుండి బయటకు వచ్చి గుహలో ఉన్న తన శరీరం లోకి ప్రవేశించారు శంకరులు. అప్పటికే గుహలో ఉన్న శరీరానికి రాజసేవకులు నిప్పు అంటించారు. శంకరులు అగ్ని చల్లారడానికి లక్ష్మీనృసింహస్వామి కరావలంబ స్తోత్రము చేసి సంతోష పెట్టెను. లక్ష్మీనృసింహస్వామి వారి అనుగ్రహము వలన అగ్ని శాంతించింది. తరువాత ఆకాశ మార్గమున శిష్యులతో మండన మిశ్రుని గృహమును వెళ్ళెను.

మండన మిశ్రుడు వినయముతో, సంతోషముతో గురుపూజ చేసి, తనని అనుగ్రహించమని వేడుకొనెను. ఉభయ భారతి తన భర్తతో పాటు శంకరులకు మ్రొక్కి, నీవు సాక్షాత్తు సదాశివుడు, మా ఇరువురిని జయించినావు, అని వినతి చేసి అదృశ్యమయ్యెను. శంకరులు యోగశక్తితో ఉభయభారతి ని దర్శిస్తూ, "**తల్లీ, నీవు సాక్షాత్తు సరస్వతి దేవివి, శివసహోదరివి, వాగ్దేవివి, ప్రజ్ఞాన ఘనరూపిణివి, అని నేను ఎరుగుదును, ఋష్యశృంగాది క్షేత్రములలో నేను స్థాపించబోవు, పీఠములలో శారదా దేవిగా, పూజింపబడుతూ భక్తులను అనుగ్రహిస్తూ ఉండమని**" కోరెను. శంకరులు మండన మిశ్రుని కి సాంప్రదాయకంగా బ్రహ్మోపదేశం చేసి సన్యాసం అనుగ్రహించెను.

## శ్రీ లక్ష్మీ నృసింహ కరావలంబ స్తోత్రం:



శ్రీమత్పయోనిధినికేతన చక్రపాణే భోగీంద్రభోగమణిరాజిత పుణ్యమూర్తే |
యోగీశ శాశ్వత శరణ్య భవాబ్ధిపోత లక్ష్మీనృసింహ మమ దేహి కరావలంబమ్ || 1 ||

బ్రహ్మేంద్రరుద్రమరుదర్కకిరీటకోటి సంఘట్టితాంఘ్రికమలామలకాంతికాంత |
లక్ష్మీలసత్కుచసరోరుహరాజహంస లక్ష్మీనృసింహ మమ దేహి కరావలంబమ్ || 2 ||

సంసారదావదహనాకరభీకరోరు-జ్వాలావళీభిరతిదగ్ధతనూరుహస్య |
త్వత్పాదపద్మసరసీరుహమాగతస్య లక్ష్మీనృసింహ మమ దేహి కరావలంబమ్ || 3 ||

సంసారజాలపతితతస్య జగన్నివాస సర్వేంద్రియార్థ బడిశాగ్ర ఝషోపమస్య |
ప్రోత్కంపిత ప్రచురతాలుక మస్తకస్య లక్ష్మీనృసింహ మమ దేహి కరావలంబమ్ || 4 ||

సంసారకూమపతిఘోరమగాధమూలం సంప్రాప్య దుఃఖశతసర్పసమాకులస్య |
దీనస్య దేవ కృపయా పదమాగతస్య లక్ష్మీనృసింహ మమ దేహి కరావలంబమ్ || 5 ||

సంసారభీకరకరీంద్రకరాభిఘాత నిష్పిడ్యమానవపుషః సకలార్తినాశ |
ప్రాణప్రయాణభవభీతిసమాకులస్య లక్ష్మీనృసింహ మమ దేహి కరావలంబమ్ || 6 ||

సంసారసర్పవిషదిగ్ధమహోగ్రతీవ్ర దంష్ట్రాగ్రకోటిపరిదష్టవినష్టమూర్తేః |
నాగారివాహన సుధాబ్ధినివాస శౌరే లక్ష్మీనృసింహ మమ దేహి కరావలంబమ్ || 7 ||

సంసారవృక్షబీజమనంతకర్మ-శాఖాయుతం కరణపత్రమనంగపుష్పమ్ |
ఆరుహ్య దుఃఖఫలితః చకితః దయాళో లక్ష్మీనృసింహ మమ దేహి కరావలంబమ్ || 8 ||

సంసారసాగరవిశాలకరాళకాళ నక్రగ్రహగ్రసితనిగ్రహవిగ్రహస్య |
వ్యగ్రస్య రాగనిచయోర్మినిపీడితస్య లక్ష్మీనృసింహ మమ దేహి కరావలంబమ్ || 9 ||

సంసారసాగరనిమజ్జనముహ్యమానం దీనం విలోకయ విభో కరుణానిధే మామ్ |
ప్రహ్లాదఖేదపరిహారపరావతార లక్ష్మీనృసింహ మమ దేహి కరావలంబమ్ || 10 ||

సంసారఘోరగహనే చరతో మురారే మారోగ్రభీకరమృగప్రచురార్దితస్య |
ఆర్తస్య మత్సరనిదాఘసుదుఃఖితస్య లక్ష్మీనృసింహ మమ దేహి కరావలంబమ్ || 11 ||

బద్ధ్వా గలే యమభటా బహు తర్జయంత కర్షంతి యత్ర భవపాశశతైర్యుతం మామ్ |
ఏకాకినం పరవశం చకితం దయాళో లక్ష్మీనృసింహ మమ దేహి కరావలంబమ్ || 12 ||

లక్ష్మీపతే కమలనాభ సురేశ విష్ణో యజ్ఞేశ యజ్ఞ మధుసూదన విశ్వరూప |
బ్రహ్మణ్య కేశవ జనార్దన వాసుదేవ లక్ష్మీనృసింహ మమ దేహి కరావలంబమ్ || 13 ||

ఏకేన చక్రమపరేణ కరేణ శంఖ-మన్యేన సింధుతనయామవలంబ్య తిష్ఠన్ |
వామేతరేణ వరదాభయపద్మచిహ్నం లక్ష్మీనృసింహ మమ దేహి కరావలంబమ్ || 14 ||

అంధస్య మే హృతవివేకమహాధనస్య చోరైర్మహాబలిభిరింద్రియనామధేయైః |
మోహాంధకారకుహరే వినిపాతితస్య లక్ష్మీనృసింహ మమ దేహి కరావలంబమ్ || 15 ||

ప్రహ్లాదనారదపరాశరపుండరీక-వ్యాసాదిభాగవతపుంగవహృన్నివాస |
భక్తానురక్తపరిపాలనపారిజాత లక్ష్మీనృసింహ మమ దేహి కరావలంబమ్ || 16 ||

లక్ష్మీనృసింహచరణాబ్జమధువ్రతేన స్తోత్రం కృతం శుభకరం భువి శంకరేణ |
యే తత్పఠంతి మనుజా హరిభక్తియుక్తా-స్తే యాంతి తత్పదసరోజమఖండరూపమ్ || 17 ||

**||శ్రీ శ్రియాంబ సమేత శ్రియానంద నాథ పర్యంతాం వందే గురు పరంపరాం||**

**జయ జయ శంకర హర హర శంకర**


**జయ జయ శంకర హర హర శంకర**

సశేషం......

❖❖❖❖❖



❖❖❖❖❖


I offer you peace.
I offer you love.
I offer you friendship.
I see your beauty.
I hear your need.
I feel your feelings.
My wisdom flows from
the highest Source.
I salute that Source in you.
Let us work together.
For unity and peace.
~ Mahatma Gandhi ~

❖❖❖❖❖



SoftLabs®
Demands Delivered
IT CONSULTING SERVICES COMPANY
TRAINING SERVICES
- SOFTWARE TESTING
- PRE SALES ANALYSIS
- BUSINESS ANALYSIS
- AGILE TRAINING
CONSULTING SERVICES
- CONTRACT MANAGEMENT
- PAYROLL MANAGEMENT
- RESOURCE MANAGEMENT
- STAFFING
CONTACT: SREENI PILLAMARRI P: 0410 756 040 | E :BUSINESS@SOFTLABS.COM.AU | W: WWW.SOFTLABS.COM.AU
SYDNEY | MELBOURNE | CANBERRA | ADELAIDE | BRISBANE | PERTH | TASMANIA

❖❖❖❖❖

# తెలుగు వవ్యాకరణము (ఛందశ్శాస్త్రం)

## తెలుగు వ్యాకరణము

- శ్రీ ప్రసాద్ కట్టుపల్లి, హైద్రాబాద్




**ఛందశ్శాస్త్రం,,7 వ భాగము..యతి భేదములు**

3.ప్రాది యతులు.,,,,,,

ప్ర మొదలైన ఉపసర్గలకు అచ్చు పరమై సంధి  జరిగితే అప్పుడచ్చుతోగాని హల్లుతోగాని యతి చెల్లడం ప్రాది యతి అవుతుంది,

ప్రాదులు,,,,ప్ర ,,,,,,ప్రతి,,పరి,,,అతి,,,అధి,,అభి.,అవ,,,అను.,ఉప,,,సమ్,,సు,,,అప,,,ని,,,వి,,,దుర్,,,ఉత్,,,   ఇవి ప్రాదులనబడే ఉపసర్గలు,,

""ప్రాణ బాంధవుడైన యప్పక్షి విభుడు ""

పై ఉదాహరణ లో  ప+అన* ప్రాణ లోని ప కు పక్షిలోని ప  కు  యతి వేయబడింది

""ప్రాణ సంకటమైన పుణ్యాంగనలకు ""

ప్ర+అణ,,,ప్రాణ లోని అ కు పుణ్య+అంగన లోని అకు యతి వేయబడి ప్రాదియతి అయినది

4.నిత్యసమాస విశ్రాతులు,.,,,

నిత్యసమాసాలలో రెండు శబ్దాలకు సంధి జరిగినా ఆశబ్దాలు వేరు వేరుగా కాక ఒకే శబ్దంలా ఉంటాయి ఆ సందర్భంలో ఆ సంధి అక్షరానికి కి ఉభయ యతి చెల్లును.

కర్ణ+అట**కర్ణాట,.,,,,,,,,న+అస్తి*నాస్తి.,,,,వన+ఓక*ఓనౌక,,,,
పద+అర్ధ*పదార్ధ,,,,,,,ద్వి+ఈప*ద్వీప,,,,,,,,,,,అన్య+అన్య*అన్యోన్య.....జన+ అర్దన* జనార్దన,,,న+ఆక*నాక

పై శబ్దాలలో సంధి జరుగగా అచ్చుకు లేదా హల్లు కు యతి చెల్లటం నిత్యసమాస విశ్రాంతి లేదా అఖండ యతి అంటారు,

5.దేశ్యనిత్యసమాస విశ్రాతులు,,,,

దేశ్యమనగా కేవలం తెలుగు పదాలు.,,

రూప+అఱ**రూపఱ,,,,పెంపు+అఱ**పెంపఱ......పెల్లు+అఱ***పెల్లఱ.,,ఏపు+అఱచుట***ఏపఱచుట,,,,,,క్రిక్కు+ఇఱియుట** క్రిక్కిఱియుట

ఇలా విడదీయబడతాయి,,,,,,ఇలా విడదీసినప్పుడు వచ్చిన హల్లు తోగాని అచ్చు తోగాని ఉభయ యతి చెల్లుట దేశ్యనిత్యసమాసవిశ్రాంతి.,,

6.నిత్యయతులు......

""ఏని " అనే పదము రెండవ పదముగా ఉండి పూర్వ పదముతో సంధి జరుగుతూ ఉన్నయెడల అక్కడ అచ్చుతో గాని హల్లుతో గాని ఉభయ యతి చెల్లటం నిత్య యతి

""ఎట్టి మహా క్రూర కర్ముడేనియుఁదుదకు
నెట్టన హరితలపుగలిగెనేని మహాత్మా ""

మొదటి పాదంలో ఎ కి (కర్ముడు+ఏని) ఏ తో స్వర యతి

రెండవ పాదములో,,,,నె కి (కలిగెను+ఏని) నే అనే హల్లు తో వ్యంజన యతి చెల్లింది,,

7.రాగమసంధి వళులు,,,,,

కర్మదారాయ సమాసంలో ఆలు శబ్దం పరమైతే వచ్చే"రు""గామమానికి అచ్చుతో హల్లుతో యతి వేయడం,,,రాగమ సంధి వళి,,(రు+ఆగమం*రాగమం)

"" అతని జవరాలు బాలెంతరాలు ముద్ద
రాలు ధర్మాత్ముమ పాలనరాక్షసారి ""

మొదటి పాదం మొదటి అక్షరం అ కు (బాలెంత+ఆలు**బాలెంత+రు+ఆలు**బాలెంతరాలు) రా అనే ఆగమ హల్లు లోని అ అనే అచ్చుతోను

రెండవ పాదం(ముద్ద+ఆలు) మొదటి అక్షరం రా అనే హల్లుకు యతిస్థానములోని రా అనే హల్లుతో  వ్యంజన యతి కుదిరి రాగమ సంధి వళి అయినది.

8.విభాగ వళులు..,,,

తెలుగులో సంఖ్యావాచకాలకు,పరిమాణాన్ని తెలిపే దోసెడు మోపెడు,,,,,విభాగార్ధాన్ని తెలిపే ఏసి.ఏడు అనే ప్రత్యాయాలు చేరినప్పుడు అచ్చుకు.,,హల్లు కు ఉభయ యతి చెల్లుతుంది,,,

"కృష్ణుడిచ్చె నాలుగేసి చీరలు కూర్మి
నింతులకును నాలుగేసి మణులు
రీవితోడ దోసిడేసి మాడలుకడు
నింపెసంగ గంపెడేసి సొమ్ము""

పై ఉదాహరణ మనం అరిశీలించినచో

1..... "కృ",,,(నాలుగు+ఏసి** నాలుగేసి)"గే" వ్యంజన యతి
2.....నిలోని" ఇ" అనే అచ్చుకు (నాలుగు+ఏసి**నాలుగేసి)గే లోని "ఏ " అనే అచ్చుతో స్వరయతి
3....."రీ" అనే హల్లు కు,,(దోసెడు+ఏసి**దోసెడేసి)"డే" అనే హల్లుకు వ్యంజన యతి,,
4......నిలోని "ఇ" అనే అచ్చుకు,,(గంపెడు+ఏసి**గంపెడేసి) డేలోని" ఏ"  తో స్వర యతి చెల్లినది,,

9.నామాఖండ విశ్రమములు

ప్రాతిపదిక అంటె నామం,,,,,నామం అంటే పేరు   నామం చివర అప్ప,,,,అయ్య,,,,అన్న,,,,అవ్వ,,,అమ్మ.,,ఆయి,,మొదలైనవి చివర చేరి నిత్యసంధిని పొందుతున్నాయి.,అప్పుడు  అచ్చుతోను హల్లుతోను యతి చెల్లటాన్ని నామా కండవిశ్రమము అంటారు.,,

వెంక+అప్ప--వెంకప్ప.....రామ+అయ్య--రామయ్య.,,,తిమ్మ+అన్న--తిమ్మన్న.,,,ముత్త+అవ్వ--ముత్తవ్వ,,,,,రామ+అక్క--రామక్క.,,,సిత+ఆయి--సీతాయి.,,,,,,ఇలాంటి సంధులలో.,,,అచ్చులకు హల్లులకు యతి చెల్లటాన్ని

నామఖండవిశ్రమములు అందురు.,,,

10.పంచమీ విభక్తివిరామము.,,,

కన్నన్.,,కంటెన్.,,అనే పంచమీ విభక్తి ప్రత్యయాలు పేర్లకు తరువాత చేరితే అవి రెండు కలసిపోయి సంధిగా ఏర్పడే అచ్చుకు హల్లుకు ఉభయ యతి చెల్లటం పంచమీ విభక్తి విరామము.,

""నిన్ను(జెఱగొన్న  హైహము
కన్నన్ దోర్వీర్య మొక్కుడగు భార్గవులీ
లన్నిర్జించిన రాముని

కన్నను శూరుండు ముజ్జగంబులఁగలడే""

(హైహయుకు+అన్నన్**హైహయుకన్నన్.,) కన్నన్ లోని క నందుగల అకారానికి.,,(ఏక్కడు+అగు**మొక్కుడగు) డలోని అకార రూప అచ్చుకు,,

(రామునికి+అన్నన్**రామునికన్నన్) కన్నన్ పంచమీ విభక్తి లోని" క" కు " గ" కు వ్యంజన యతి చెల్లినది,,,,,,,

11.కాకు స్వర వళి...,

శోక భయాదులచే కలుగు వికారాన్ని కాకువు అంటారు.ఈ కాకుస్వర ధీర్ఘానికి ప్లూతోచ్చారణ ఉంటుంది,మూడుమాత్రలుగల ఉచ్చారణ ప్లూతం అనబడుతుంది.

భీతి(భయం)శోక(ఏడుపు)తర్క(వాదన)గీత(పాట)దూరాహ్వానం(దూరంగా ఉన్నవారిని పిలిచేటప్పుడు)
సంశయార్ధాలు(అనుమానం ఉన్న చోట) ఉండే స్వరానికి ప్లుతం అనే పేరు పెట్ట వచ్చు.,

నామశోభితగోప కృష్ణా !యనంగ
నమరవందిత గోప కృష్ణా !యనంగ

గోపకృష్ణా అనేది సంభోదన.,,,సంభోదనలో ప్లుత స్వరం వినిపిస్తుంది ,,,

నా అనే హల్లుకు కృష్ణా,,,,లోని ణ కు యతి చెల్లినది.,

12...ప్లుతయుగ విశ్రామము.,,,

హల్లు అక్షరములకు యతి మైత్రి లేక పోయినా పాదము మొదటి లోను యతిస్థానమునందున రెండును ప్లుత స్వరముతో ఉన్నహల్లులైనచో ప్లుతం సామ్యము వలనపరస్పరం యతి చెల్లటాన్ని ప్లుతయుగ విశ్రామం అందురు.
,,,,,,,,,,..............,..........నీ

వేగతి కావవే రఘుపతీ శరణాగత వజ్రపంజరా!

నీవు+ఏ*నీవే..,వే లో ఉన్న ఏ అనే ప్లుత స్వరముకు,,,రఘుపతీ లోని తీ.లోని ఈ,,,,అనే ప్లుత స్వరముకూ యతి కుదిరినది (రెండు ప్లుతాలకు)కావున ప్లుత యుగవిశ్రామాము అయినది,,,

ప్రాసయతి......,,,..

యతి ప్రాసలతో పాటు ప్రాసయతి అని మరొకటి ఉన్నది,,,,,ఏదేని పద్య పాదములో ఉన్న మొదటిదైన యతి అక్షరమును గాని దాని మిత్రాక్షరమును గాని తిరిగి యతిస్థానంలో లోవ్రాయటానికి అవకాశం లేనప్పుడు ప్రాసగా రెండవ స్థానంలో ఉన్న ప్రాసాక్షరాన్ని తిరిగి యతిస్థానానికి ప్రక్కన వ్రాయటాన్ని ప్రాసయతి అటారు. ఈ ప్రాసాయతికి ఖచ్చితంగా మనం గుర్తుంచుకో వలసిన నియమం ఒకటి ఉన్నది , ప్రతి పాదానికి మొదటి అక్షరం యతి అని రెండవ అక్షరం ప్రాస అని మనకు తెలుసు కదా

అయితె ప్రాసకు ముందున్న అక్షరం హ్రస్వం అయితే ప్రాసయతి స్థానంలో కూడ హ్రస్వమేవాడాలి......ధీర్ఘం అయితే దీర్ఘం మాత్రమే వాడాలి.అంతే కాని ప్రాస పూర్వాక్షారం హ్రస్వంగాను ప్రాసయతి పూర్వాక్షరం దీర్ఘం గాను ఉండ కూడదు.ఈడు- జోడు ఆట - పాట.,,,,ఇలాగే ఉండాలి..అంతేకాని ప్రాస పూర్వాక్షరం దీర్ఘంగాను ప్రాసయతి లోపూర్వాక్షారం హ్రస్వంగాను ఉండరాదు .

"బోటి" యొకటి పెండ్లి "పాట" పాడగ౹ జొచ్చె
"నాప" రాని విరహ "తాప" మునను"

పై ఉదాహరణ మనం గమనించిన యెడల రెండు పాదాల లోను 5 గణములు కలవు,మొదటి పాదం లోని మొదటి అక్షరం అయిన "బో" యతి అక్షరం దీనికి యతిస్థానం 4 వ గణము లోని మొదటి అక్షరం
బు....బూ..బొ వొ వో పు పూ మో.,వంటి అక్షారాలు ఉండాలి. అలా కుదర నప్పుడు పద్యం తప్పు అవుతుంది.ఆ పరిస్తితి వచ్చినప్పుడు ప్రాసాక్షరం అని పిలవ బడే రెండవ అక్షరమును యతి స్థానం ప్రక్కన నిలుపుతాము.దీనిసే ప్రాస యతి అంటాము.బోటి,,,,పాట ..మొదటి పాదము లోను
నాప...తాప ,, రెండవ పాదము లోను
వచ్చి ప్రాసయతి కుదిరింది.

"దేవకీ కుమార గోవర్ధనోద్ధార
తోయజాక్ష పాండవేయ పక్ష
ఘనవినీలగాత్ర మునిజన స్తుతి పాత్ర
యదు కులాబ్ది సోమ కదనభీమ "

1..వపాదం,,దేవ...,,,గోవ
2............తోయ,,,వేయ
3............ఘన,,,,,.ముని
4............యదు,,..కద.,,
ఇలా ప్రాసయతి వాడ బడింది 1....2...పాదాలలో ప్రాస పూర్వాక్షరం.,యతిస్థానములో పున్న ప్రాసయతి పూర్వాక్షరం ధీర్ఘాలు గా వున్నాయి
3......4...పాదాలలోని ప్రాస పూర్వాక్షరాలు యతిస్థానాక్షరాలు హ్రస్వాలుగా ఉన్నాయి గమనించండి

యితే ఒకోసారి కవులు చమత్కారం చూపుతారు ఎలా
అంటే యతికి యతిమైత్రి కలుపుతూనే,,,ప్రాసయతి కూడ వేస్తారు చాకచక్యంగా,

""పెళ్ళి కళ వచ్చెనంచు౹బందిళ్ళువేసి
బాసికముగట్టి నునుపైన గాసె కట్టి
పాదకమలాల కింపులు పాదుకొనగ
రాణి కాళ్ళకు నిడిరి పారాణి నపుడు ""

పైన ఉదాహరణలో,,

1..వపాదం,,,పెళ్ళి..,,దిళ్ళు

2.,,,,,,,,,,,,,,,,..బాసి.,, కాసె

3............పాద.,,,,,,పాదు

4.............రాణి,,,,,... రాణి

ప్రాస యతి వేయ బడింది,

అయితే,, 3........4...పాదాలు యతి మైత్రి కుదిరినా ప్రాసయతి వేయబడింది గమనించండి...

ప్రాసయతి వాడునప్పుడు ఈ క్రింది నియమములు తప్పక పాటించాలి.,,

1.ప్రాస పూర్వాక్షరం దీర్ఘమైతే ప్రాసయతిలోని యతిస్థానాక్షరం దీర్ఘమే కావాలి,,,,అలాగే హ్రస్వమైతే హ్రస్వమే కావాలి.

2.ప్రాస పూర్వాక్షరం గురువైతే ప్రాసయతికి ముందున్న యతిస్థానాక్షరం గురువే కావాలి .,,అలాగే లఘువైతే లఘువే కావాలి,,,

3.ప్రాసాక్షరం నకు ముందున్న అక్షరం అనగా పద్యపాదములోని

మొదటక్షరం ద్విక్త్వాక్షరంగాని.,.సంయుక్తాక్షరంగాని బిందుపూర్వకంగాని,విసర్గపూర్వకం గాని అయితే ప్రాసయతిగా

వాడే ముందున్న యతిస్థానాక్షరం కూడా అలాగే ఉండాలి.,

4.ప్రాసయతిలో ప్రాసాక్షరంలోని హల్లు సామ్యమేకాని అచ్చు సామ్యం పాటించ బడదు.,,

ఈ విధముగా ప్రాసయతి నియమములననుసరించి పద్య రచన చేయవలెను,,,

......ప్రాస,,,.,,,,.

పద్యానికి సహజంగా 4 పాదాలు ఉంటాయి ప్రతి పాదములోని రెండవ అక్షరాన్ని ప్రాస అంటారు, పాదంలోని మొదటి అక్షరం యతి అయితే దాని ప్రక్కనే ఉన్న రెండవ అక్షరం ప్రాస అవుతుంది.ఇది ప్రతి పాదంలోను తప్పనిసరిగా కొన్ని పద్యాలలో ఉంటుంది.ఈ ప్రాసాక్షరం ఒకే రూపంలో ఉండాలి అంటే ఒకే అచ్చుతో కలసి ఉండాలి అనే నియమం లేదు.ఒక హల్లు ఏ అచ్చు తోనైనా కలసి వ్రాయబడ వచ్చు.,.,,మొదటి పాదంలో "త" అనే అక్షరం వస్తే 2..3..4..పాదాలలో,,తి,,,,తు ...తె...అనే అక్షారాలు రావచ్చు ,అంటే ఒధక హల్లు ఏ అచ్చుతో అయిన కూడుకొని ఉండవచ్చు,,,,,,,,,,,

ఉదాహరణము,,,,

"అత్తరి విట నాగరికులు
చిత్తమున వసంతకేళి చిగురొత్తంగా
మొత్తములు గట్టి తెచ్చిరి
ముత్తెపు ఝల్లురులతోడి బుఱ్ఱట కొమ్ముల్"

పై పద్యాన్ని గమంచినచో ప్రతి పాదములోని రెండవ అక్షారాలు "త్త,,,,త్త....త్త,,,,త్తె " అనునవి ప్రాసాక్షరాలుగా మనకు గోచరిస్తాయి.అంటే త అనే హల్లు ఏ అచ్చుతోనైన కలసి ప్రాసాక్షరంగా మిగిలిన మూడు పాదాలలో వ్రాయ వచ్చు అన్న మాట. ప్రాసమునకు ప్రా అని కూడ మరొక పేరు కలదు,,,దీనికి బహువచన రూపం..,,,ప్రాలు,,,

ప్రాస పూర్వాక్షర రూపాలు,,,,,,,,(సాదారణ నియమాలు)

1.మొదటి పాదం ప్రాస పూర్వాక్షరం గురువైతే  మిగిన పాదాలు గురువే ఉండాలి,,,,,లఘువైతే లఘువే ఉండాలి.,,,,

2.ప్రాసాక్షరమునకు ముందు అర్ధ బిందువున్నా(అరసున్నా),,,లేదా పూర్ణబిఁదువున్నా(సున్నా)మిగిలిన అన్ని పాదాలలోను అలాగే ఉండాలి ,,,ఖండాఖండ ప్రాసం దీనికి విశేష నియమం,,,

3.ప్రాసాక్షరమునకు ముందు విసర్గ ఉన్నచో మిగిలిన అన్ని పాదాలలోను అలాగే ఉండాలి ,

4.ప్రాస పూర్వాక్షరం ధీర్ఘమైతే మిగిలినవి ధీర్ఘం ఉండాలనేది నిజమే కాని,,,అక్కడ గురువు అక్షరం తప్పకుండా ఉండాలి అంటే ప్రాసాక్షరం సంయుక్తాక్షరం లేదా ద్విత్వాక్షరం అయి ఉండాలి ,అలాకానిచో ప్రాస పూర్వాక్షరం ధీర్ఘం అయితే ధీర్ఘం హ్రస్వం అయితే హ్రస్వం తప్పనిసరిగా ఉండాలి,,,,

కం//

అక్షిగతుడు విజయుడట ని

రీక్షణ సేయక నతండు రివ్వున నపుడే

రక్షణ నొసంగ  సైన్యము

తీక్షణ యుద్ధము జరుపగ తేరును దిప్పెన్

పై పద్యము గమనించినచో " క్ష"  సంయుక్తాక్షరము ప్రాసాక్షరముగా గైకొనబడినది,,కాని 1---3  పాదములలో ప్రాస పూర్వాక్షరయులైన  అ,,ర  లు జన్మతః  లఘువులు...సంయుక్తాక్షరమునకు ముందున్నందున గురువులైనాయి..2--4  పాదములలోని ప్రాస పూర్వాక్షరయులైన..రీ....తీ  లు  ధీర్ఘాక్షరములు  అయినందున   జన్మతః  గురువులు....సంయుక్తాక్షరమునకు ముందున్నందున  కూడా గురువులైనాయి. వెరసి నాలుగు పాదములందున ప్రాస పూర్వాక్షర నియతి గురువులుగా పాటించ బడినది..ఈ వ్యత్యాసమును గమనించ వలసినదిగా కోరుచున్నాను.

6.ప్రాసాక్షరం హల్లు ప్రధానంగా కలది కాని అచ్చు ప్రధానంగా కలది కాదు,

7.ఋ అనేది అచ్చు ఇది  వత్తులలో వ్రాసే సమయంలో దీని రూపం వట్రువ అంటాము.,,ప్రాసలో ఇది కూడిన హల్లు(కృ,,,మృ,,,గృ ,,తృ.,,నృ)   ఉన్నపుడు అక్కడ మరొక అచ్చు ఉండ వచ్చు,,

8.హల్లు ప్రధానమైన ప్రాసలో స్వరసంధి వచ్చినప్పటికీ హల్లే ప్రధానంగా ఉండాలి(ఉభయ యతులలాగా,,,,,అచ్చు,,హల్లుల ప్రాసములు కూడదు)

కం//

ఆనలు సెట్టిన నిలువక

తానూరకయలిగి యాసుదంతను జేరెన్

దానవ సంహారుడే క్రియ

చేనిక జనుదెంచునాకు జెప్పవెయనంగన్

1.....3..పాదాలలో.,,సహజ సిద్ధమైన నకారము

2......4  పాదాలలో సంధి జరిగిన నకారముతో ప్రాస వేయబడింది

ప్రాస నియమాలిలా ఉన్నప్పటికి అప్పకవిచే ఇంకా 17 ప్రాస బేదాలు చెప్పబడినవి,,అవి రేపటినుండి చూద్దాము

ప్రాస బేదాలు,,,,,

1.అర్ధబిందుసమప్రాసము,,

2.పూర్ణబిందుసమప్రాసము,,,

3ఖండాఖండప్రాసము,,

4.సంయుతాక్షర  ప్రాసము,,

5.సంయుతాసంయుత ప్రాసము,,,

6.రేఫయుత ప్రాసము,,

7.లఘుద్విత్వ ప్రాసము,,

8.వికల్ప ప్రాసము.,,,

9.ఉభయ ప్రాసము,,,

10.అనునాసిక ప్రాసము,,,

11.ప్రాస మైత్రి ప్రాసము,,,

12.ప్రాసవైరము,,,

13.స్వవర్గజ ప్రాసము,,,,

14.ఋ ప్రాసము,,,,

15.లఘుయకార ప్రాసము,,,

16.అభేద ప్రాసము,,,

17.సంధిగత ప్రాసము,,,

ఈ 17.ప్రాసభేదాలు అప్పకవిచే,,అప్పకవీయములో చూచించ బడినవి,,,,వాటి వివరణ పరిశీలిద్దాం ,,,,

1.అర్ధబిందు సమ ప్రాసము.,,,,,

పద్యం మొదటి పాదములో ప్రాసాక్షరమునకు పూర్వము అరసున్నా ఉన్నచో అన్ని పాదాలలో   రసున్నా రావాలి..,,,

"వీఁక పంక్తిముఖుని దాఁకి కోసల వల్ల

 భుఁడు బలాసురాంత కుఁడు సెలంగ"

ప్రాస...యతిప్రాసాక్షరములకు ముందు అర సున్నా గమనించ గలరు.....

2.పూర్ణ బిందు(సమ)ప్రాసము

పద్య మొదటి పాదములో   ప్రాసాక్షరం ముందు బిందువు(నిండు సున్నా) ఉన్నచో మిగిలిన అన్ని పాదాలలో అలాగే ఉండాలి .

పొందిపవలయు సెల్లడ

బృందావనచారి పూర్ణబిందు ప్రాసం
బిందీవరాక్షి భీష్మక
నందనఁ జేకొనియెనంద నందనుడనగన్

అన్ని పాదాలలోను ద కారము ప్రాసాక్షరంగా గైకొని పూర్వాక్షరం బిందుపూర్వకమూ,,,ప్రాస్వాక్షరమై,,,బిందువుతో కలిసి గురువు లైనాయి  కావున సమబిందు ప్రాసమైనది,

3.ఖండాఖండప్రాసము,,,,,

పద్యపాదములోని మొదటి అక్షరం ధీర్ఘమైంయుడి అరసున్నాతో కూడి ఉన్నప్పుడు ,,,క చ ట త ప అనే ఫరుషాక్షారాలలో దేనిసైనా ప్రాసాక్షరముగా ఎంచుకున్నచో  అరసున్నా లేని క చ ట త ప లనుకూడా ప్రాసాక్షరముగా వేయ వచ్చు,,,,(అర్ధ బిందు సమ ప్రాసకు ఇది వ్యతిరేకము)

వీఁకఁబఁఅతెంచి నల్లడ
దాఁకిన గడునలిగి ఘోర తర శరశరహతి న
మ్మూకలువిరియగ నర్జనుఁ
డాకరమున నేసె నుగ్రుడైరణ భూమిన్

3.వ పాదములో అరసున్నా లేని ప్రాస పూర్వాక్షరాలు దీర్ఘాలై ఉన్నవి (క  కారము ప్రాసాక్షరముగా వాడ  బడినది )మిగిలినవి  మూడు పాదాలలోను అరసున్నాతో కూడిన ధీర్ఘాక్షరాలు కలవు,.,,గమనించ గలరు.,,

4.సంయుక్తాక్షర ప్రాసము,,,,,,

ప్రాస స్థానములోని హల్లులు ఏ క్రమంగా ఉన్నాయో అన్ని పాదాలలోను అలానే ఉంటే అది సంయుక్తాక్షర ప్రాస అవుతుంది,,,,,

పాళ్ళు మనుజులెక్క నూళ్ళుగాదొడగెన
య్యూళ్ళు మిగుల బలిసె ఁబ్రోళ్ళు గాగ

మొదటి పాదములో,,,పాళ్ళు.,,ఊళ్ళ
రెండవ పాదములో ఊళ్ళు.,,ప్రోళ్ళు అని ళ కార  ద్విత్వము,ప్రాసగా(ప్రాస యతిగా)వాడబడినది.,,

5..సంయుతా సంయుత ప్రాసము,,,,,

ర.,ల ,,అనే అక్షరాలు వత్తులు కూడిన అక్షరాలు,,,అలాగే వత్తులు కూడని  అక్షరాలు ప్రాసగా వాడినచో అది సంయుతాసంయుత ప్రాసము అవుతుంది,,,ర.,,,ల,,,,అన్నే అక్షారాలు"కర్ర,,,,కర.,,,చర్ల చర" అనే రీతిగా  సంయుక్తాక్షరాలు గా చేరితే అవి సంయుతాలు  అలా చేరకున్నచో అసంయుతాలు.,,,
ఉదా.,

శ్రీ కర చక్రాంకితులగు

లోకులు శుద్దులును బుణ్యులును నగుదురునా
రీక్రియలు లేక యుండిన
ప్రాకృతులనఁబతితులనగ బడుదురు జగతిన్

3 వ పాదం రేఫ సంయుతం 1,2,4 రేఫ సంయుతాలుకావు

పాండిఁద్రచ్చగ నిమ్ము నా తండ్రి కృష్ణ
వేడుకొనియద నందాక ఁబండ్లు దినుము
దుండగపు చేష్టలులును నోటి గాండ్ర తనము
మెండుగా జొచ్చె నీకు నైదేండ్ల కనఁగ

1..పాఁడి,,,,తండ్రి 2,వేడు,,,బండ్లు,,3.దుండు,,,గాండ్రు,,,4.మెండు,,దేండ్లు
ఈ విధముగా సంయుతాసంయుత ప్రాసము(ప్రాస యతి) గా వాడబడినది,,,,

,,,,,,,,,సశేషం.,,,,

❖❖❖❖❖

## విజ్ఞప్తి

మీ శీర్షికలు, వాణిజ్య ప్రకటనలు వాహిని పత్రికలో ప్రచురించడానికి, విజయ మాధవి గొల్లపూడి vahini@sydneytelugu.org ద్వారా సంప్రదించగలరు. మీ ప్రచురణలు ప్రతి నెల 15వ తారీఖు లోపల పంపవలసినదిగా విజ్ఞప్తి. మీ రచనలతో పాటు ధ్రువీకరణ పత్రము, వాహినిలో ప్రచురించుటకు అంగీకార పత్రము జతపరచగలరు.

Disclaimer: It may be that this magazine uses some freely available content and material from web purely for informative purposes.

❖❖❖❖❖

# ఆవేశాలే మానవ జీవితాలకు అనర్థాలు

శ్రీ అమరనాథ్ జగర్లపూడి- కౌన్సిలింగ్ సైకాలజిస్ట్, హైద్రాబాద్ -9849545257



**ఆవేశ మనేది ఒక అగ్ని లాంటింది ఇది ఆవేశపడే వారినే కాదు ఒక్కొక్కసారి తోటివారిని కూడా దహించి వేస్తోంది వేగంగా మారుతున్న ఈనాటి సామాజిక పరిస్థితులలో ప్రతి రోజు ఈ ఆవేశాలకు బలిపీఠం ఎక్కుతున్న వారికి సంబంధించిన వార్తలు రాని పత్రికలు,మీడియాలు ,సామాజిక మాధ్యమాలు లేవంటే అతిశయోక్తి లేదు! అనేక కుటుంబాలు,యువకులు, విద్యార్థులు, వ్యాపార వ్యవహారాలలో వున్న వారు ఒకరేమిటి అన్ని రంగాలలో వారిని ఈ భావోద్రేకాలు ఆవరించి దాని ఫలితంగా అసహనాలు పెరుగుతూ అవే ఆవేశాలకు ఆజ్యంగా మారి అనేకానేక జీవితాలు నేల కూలుస్తున్నాయి.**

అనర్థాలకు మూలం ఆవేశం అని తెలిసినా కూడా ఆవేశానికి మూలాలు కనుగొని దానిని నియంత్రించడంలో మనము ఇంకా వెనుక పడే వున్నాము. ఆవేశమనేది ప్రమాదకారిగా మన జీవితానికి ప్రతిబంధకంగా ఉంటుందో తెలిసి కూడా నియంత్రణ అనేది ఒక్కొక్కసారి మన చేయిజారి పోవటం విచారకరం. ఈ ఆవేశమనేది సామాజిక,సాంఘిక ,ఆర్థిక మరియు మానసిక అంశాల ప్రభావంతో మానవ జీవితాలపై ప్రఘాఢమైన ప్రభావాలు చూపటంతో పాటు, ఈ ఆవేశమనేది అదుపు చేసుకోలేని స్థాయిలో ఎదిగి తమతో పాటు కొన్ని సందర్భాలలో ఇతర జీవితాలను సైతం భారీ మూల్యాలు చెల్లించుకునే పరిస్థితులను ఉత్పన్నం చేస్తోంది.

ఈనాటి ఈ సామాజిక వాతావరణంలో సహజంగా ఎదురయ్యే చిన్న చిన్న అపజయాలను సైతం తట్టుకోలేని విధంగా మానసిక స్థితులు ఉద్రిక్తలు చెందుతున్నాయి. అనవసర పోటీతత్వాలు, తృప్తి లేని తృప్తి చెందని జీవితాలకు అలవాటు పడుతూ ఏ చిన్న అవాంతరమైనా తట్టుకోలేని సున్నితత్వాన్ని మానవ మనస్సులు మార్పులు చెందుతున్నాయి.ఈనాటి ఈ ఆవేశ పరిస్థితులకు కారణాలుగా భావోద్రేకాలు సంబంధించిన, నైతిక విలువలకు సంబంధించిన అవగాహన పాఠశాల స్థాయిల నుండే విద్యార్థులలో లేకపోవటం ఒకటైతే, అసహజం, అసూయలను ప్రోది చేసి కొత్తదనం పేరుతో సాగే వికృత వినోదాలు పోటా పోటీలుగా చూపే బుల్లి తెరల ,పెద్ద తెరల కార్యక్రమాల పై నియంత్రణ లేకపోవటం, అన్ని రంగాలలో అనవసర పోటీతత్వాలు, రాజకీయాల్లో కలుషిత వాతావరణాలు, సమతూల్యం లోపించిన చదువులు ఇవే కాక సోషల్ మీడియాల్లో విచ్చలవిడిగా విచక్షణారహితంగా పంపకం కాబడుతున్న విషయాలు ఈ ఆవేశకావేశాలకు అగ్నికి వాయువులా ఊపిరులూదుతున్నాయి వీటి వలన మానసిక సమతూల్యతలు దెబ్బతింటూ ఆవేశాలు నియంత్రలు తప్పుతున్నాయి.

తానూ జీవితంలో పొందవలసినవి పొందలేనేమోననే, తానూ ఎదగవలసిన స్థాయికి ఎదగలేనేమోననే మరియు తనకు దక్కనివి తన అని అనుకునే వారికి దక్కుతాయేమోననే అసూయా భావనలు, ఈర్ష్యా ద్వేషాలుగా అంతర్లీనంగా రూపాంతరం చెంది ఆవేశ రూపంలో మనిషి పై కరాళ నృత్యం చేస్తున్నాయి! విలువైన జీవితంలోని ఆటుపోట్లను అర్థం చేసుకుంటూ జీవితాన్ని సమర్థవంతంగా, ధైర్యంగా కొనసాగించాలి కానీ పనికిరాని ఆవేశంతో జీవితాన్ని నాశనం చేసుకోవటం తెలివి తక్కువ పనే. చిన్న విషయాలకే భావోద్రేకాలకు లోనై ఇతరుల పట్ల క్రూరంగా ప్రవర్తించే వాళ్ళ జీవితాలు కేవలం వారితోనే ముగిసిపోదు

కన్న వాళ్ళు, కట్టుకున్న వాళ్ళు కూడా సభ్య సమాజంలో దోషులుగా నిలబడవలసి వస్తుందనేది వాస్తవం. సామాజిక పరిస్థితులు, నివసించే ప్రదేశాలకు అనుగుణంగా మన స్థాయికి తగ్గ విచక్షణ తో ప్రవరించటమనేది ఎల్లప్పుడూ శ్రేయస్కరం మనేది ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల్సిన విషయం.

ఆవేశంతో తీసుకునే ఏ నిర్ణయమైనా అనర్ధాలకు దారి తీస్తుంది! పరీక్షల్లో అనుకున్న రాంక్ రాలేదు, అనుకున్న ఉద్యోగపు ఇంటర్వ్యూలో ఎన్నిక కాలేదు, చేస్తున్న వ్యాపారం లాభసాటిగా లేదు, ఉద్యోగంలో అనుకున్న స్థాయిల్లో ప్రమోషన్స్ రావటం లేదు, ఆటల్లో నా కంటే ముందుగా ఎపుడూ నా ప్రత్యర్ధే ఉంటాడు, నా పిల్లల కంటే ఎదురింటి పిల్లలే బాగా చదువుతారు, నాతో చదివినవారు నా కంటే వున్నత స్థానాల్లో వున్నారు, నేనింకా స్కూటర్ దశలోనే వున్నా కానీ నా జూనియర్ కారు లెవెల్ కు ఎదిగాడు ఇలా ఒకటి కాదు మానవ జీవితంలో అసహనానికి గురిచేసి మనలో ఆవేశ తత్వాలను పెంచటానికి కొన్ని వేల కారణాలుండవచ్చు.అధిక భాగం వీటిలో మనం చేయగలిగినవే మరి దానికి మనపై మన పరిశీలన, సహనం,సాధనా ఉన్నాయా ఆలోచించండి!

## ఆవేశ నియంత్రణకు అవకాశాలు:

- మాటకు మాట ఎప్పటికి సరైన సమాధానం కాదు. ఎద్దైనా ఒక విషయం విన్నప్పుడు మన విచక్షణ భావోద్రేకాలు దారి తీయని విధంగా ఉండాలి!
- ఎద్దైనా సంఘటన పట్ల మనం స్పందించే తీరులో మన చర్య ఇతరులలో అవగాహన పెంచే విధంగా ఉండాలి తప్ప ఆవేశం అహింసల కు దగ్గరగా ఉండకూడదు.
- ఆవేశానికి గురి అయ్యే ప్రతి సందర్భంలో మన భావోద్రేకాలను మౌనంగా నియంత్రించుకోవడం చాలా శ్రేయస్కరం!
- భావావేశాన్ని అదుపు చేసే సందర్భంలో మన ఆలోచలనలను వేరే వైపు దారి మళ్ళించుకొనే అవకాశాలను పరిశీలించాలి.
- ఆవేశాలకు గురి అయ్యే ప్రతి సందర్భంలో జరగబోయే పరిణామాలలో మన గురించి మన కుటుంబ సభ్యుల గురించి ఒక్కసారి ఆలోచించటం చాలా అవసరం.
- ఆవేశంలో జరిగే ఏ అనర్ధాలలో నైనా సమాజంలో మనం తలవంచు కొనే మరియు ఎదుర్కొన బోయే నగుబాటును బలంగా గుర్తుంచుకోవాలి.

## ఆవేశాలకు అడ్డుకట్ట వేయటానికి ఏం చేద్దాం! .

- **విజయానికి కారణాలెన్నో అపజయానికి కారణాలన్ని ఉంటాయి ఆత్మపరిశీలన ద్వారా తప్పొప్పులను సమీక్షించుకుంటే విజయం మన వెనకే నిలబడుతుంది ఇటువంటి సమయాలలో ఆవేశాలు కాదు ఆలోచనే ముఖ్యం!**
- **ఎట్టి పరిస్థితులలో కూడా ఊహల్లో మేడలు కట్టవద్దు, ఊహలకు వాస్తవాలకు చాలా తేడా ఉండవచ్చు దేశ పటంలో చూపినట్లుగా దేశ సరిహద్దులుండవనేది గుర్తుంచుకోవాలి.**

- ❖ చేయగలనా? లేదా? అనే ఊగిసలాటతో పనిని ప్రారంభం చేయవద్దు ఇటువంటి అనుమానాలతో చేసే పనిలో సహజంగానే తప్పులు దొర్లే అవకాశముంటుంది ఇక్కడ అసహనం దానికి తోడుగా ఆవేశం జత చేయటం కాదు చేసే పని పట్ల మన అవగాహనే మనల్ని ముందుకు నడిపిస్తుందనేది బలంగా నమ్మండి!
- ❖ ఏదైనా విషయంలో సమస్యలు ఎదురైనప్పుడు కంగారుతో కుంగకుండా పనికి సంబంధించి అవగాహన ఉన్న అనుభవజ్ఞుల సలహాలు తీసుకోవటం చాలా అవసరమైన విషయం. దీనివలన కొలిక్కిరాని అనేక సమస్యలకు పరిష్కారాలు దొరుకుతాయి.
- ❖ మన అని అనుకునే వారితో మనం చేస్తున్న పనికి సంబంధించిన భావాలు పంచటం ద్వారా ఒక్కోసారి క్లిష్టమైన సమస్యలకు కూడా పరిష్కారాలు దొరుకుతాయి.
- ❖ సాంకేతిక పరిజ్ఞానాన్ని (సెల్ ఫోన్స్, ఇంటెర్నేట్స్) అవసరమైన మేరకే వాడాలి. మితిమీరిన వాడకం మెదడు లోని న్యూరోట్రాన్సమీటర్స్ సమతూల్యతలు దెబ్బతీసి మానసిక దౌర్బల్యానికి తీయిస్తుంది. ఎందుకంటె మనిషి శారీరక, మానసిక ఆరోగ్యాల సమతూల్యతలకు మెదడు పాత్ర కీలకమైనది.
- ❖ మనతో ఉన్నవారి విజయాలను చూసి మనం అలా సాంధించగలమా! అనే కంగారు ,భయాలకు లోను కావద్దు ఆ విజయాల వెనక వున్న కృషిని ఆదర్శంగా తీసుకొని తిరిగి మన ఆలోచనలకు పదును పెట్టి ప్రయత్నాలు కొనసాగించాలి
- ❖ ఎప్పుడైనా అపజయం ఎదురైనప్పుడు అమ్మో ఇంకేముంది అంతా అయిపోయిందనే కుంగుబాటు అవసరం లేదు మనం తిరిగి సాధించే విజయానికి మరో తలుపు తెరిచే ఉంటుందని తెలిసికోండి.
- ❖ సమాజంలో పేరు గాంచిన వ్యక్తులు,సంఘటనలు అధ్యయనం చేయటం ద్వారా లేదా ఇతరుల ద్వారా వినటం ద్వారా వారి జీవితాలలో విజయాలకు పునాదులు ఓర్పు, సహనమనేది మరవద్దు.
- ❖ ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో తమకు తాముగా రోజువారీ చేసే పనుల పట్ల పరిశీలన ఎంతైనా అవసరం. ఎటువంటి ఒత్తిడి లేకుండా తమకు తాము నిజాయితీగా పరిశీలించుకుంటే ఎప్పుడు, ఎక్కడ, ఎలా స్పందించాలనే అవగాహన పెరుగుతుంది. ఇది ఆవేశాన్ని అదుపులో ఉంచటానికి సహాయ పడుతుంది.

**ఆవేశమనేది అదుపు తప్పిన ఒక మానసిక ఉద్వేగం!చేయబోయే పని పట్ల అవగాహన దాని వలన వచ్చే మంచి చెడుల విచక్షణే కొంతలో కొంత మానసిక ఆవేశాలకు అడ్డుకట్ట వేస్తుంది! దీనికి బాల్యం నుండే కుటుంబాల నుండి అవగాహన ప్రారంభం కావాలి. ఏం జరిగిన ఫరవాలేదు నేను చేసేది ఎటువంటి పర్యవసానాలకు దారి తీసిన సరే అని ఆలోచించే మనుషుల మనస్సులు వేసుకోవాల్సిన ఒకే ఒక ప్రశ్న మానవ జన్మకు మన మిచ్చే నిర్వచనం ఇదేనా అని? అందుకే ఆవేశాన్ని మన విచక్షణతో కూడిన ఆలోచనతో అడ్డుకట్ట వేద్దాం! ఆనంద జీవితాన్ని స్వాగతిద్దాం!**

❖❖❖❖❖





ఓం శ్రీమహాగణపతి

గురుఃబ్రహ్మ గురువిష్ణుః గురర్దేవో మహేశ్వరః ।
గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీగురవే నమః ॥

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్ ।
ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే ॥

జపాకుసుమ సంకాశం కాశ్యపేయం మహాద్యుతిం ।
తమోరిం సర్వపాపఘ్నం ప్రణతోస్మి దివాకరం ॥

ఆదిత్యాయచ, సోమాయ మంగళాయ బుధాయచ ।
గురు శుక్ర శనిభ్యశ్చ రాహవే కేతవే నమః ॥

# మెడికల్ ఆస్ట్రాలజి (వైద్య జ్యోతిష్యం)

(గత సంచిక తరువాయి)

## గ్రహములకు సంబంధించిన, పఠించవలసిన స్తోత్రములు

గత సంచికలో రవి గ్రహం జాతక చక్రములో దోషప్రదంగా వున్నప్పుడు పఠించవలసిన స్తోత్రములు వ్రాసాను. ఈ సంచికలో చంద్ర, కుజ, బుధ, గురు గ్రహములకు సంబంధించిన స్తోత్రములను వ్రాయుచున్నాను.

## ౨. చంద్ర గ్రహం : (సోమవారం ప్రీతికరం)

(చంద్ర గ్రహమునకు సోమవారము ప్రీతికరం)

1. నవగ్రహములలో రెండవది, ఈశ్వరాలయములో వున్న నవగ్రహ మండలములో చంద్రగ్రహము పాదాలవద్ద తెల్ల పుష్పము వుంచి, దీపారాధన చేసి, చంద్రగ్రహ స్తోత్రం 10 సార్లు పఠించవలెను. పాదములకు నమస్కారం చేయవలెను.

### చంద్ర గ్రహ శ్లోకం

**దధిశంఖ తుషారాభం క్షీరోదార్ణవ సముద్భవం**
**నమామి శశినం సోమం శంభోర్మకుట భూషణం.**

2. సోమవారంనాడు **లలితా పంచరత్నస్తోత్రం** పారాయణ చేయవలెను.



## శ్రీ లలితా దేవీ పంచరత్న స్తోత్రమ్

**ప్రాతఃస్మరామి లలితా వదనారవిందం - బింబాధరం పృథులమౌక్తిక శోభినాసం ।**
**ఆకర్ణ దీర్ఘనయనం మణికుండలాఢ్యం - మందస్మితం మృదుమదోజ్వల ఫాలదేశం ॥** 1

**ప్రాతర్భజామి లలితా భుజకల్ప వల్లీం - రత్నాంగుళీయ లసదంగుళి పల్లవాఢ్యాం ।**
**మాణిక్య హేమవలయాంగద శోభమానాం - పుండ్రేక్షు చాపకుసుమేషు సృణీదధానాం ॥** 2

**ప్రాతర్నమామి లలితా చరణారవిందం - భక్తేష్టదాన నిరతం భవసింధుపోతం ।**
**పద్మాసనాది సురనాయక పూజనీయం - పద్మాంకుశధ్వజ సుదర్శన లాంఛనాఢ్యమ్ ॥** 3

**ప్రాతఃస్తుతే పరశివాం లలితాం భవానీం - త్రయ్యంత వేద్య విభవాం కరుణానవద్యాం ।**
**విశ్వస్య సృష్టి విలయస్థితి హేతుభూతాం - విశ్వేశ్వరీం నిగమవాఙ్మనసా () తిదూరాం ॥** 4

**ప్రాతర్వదామి లలితే తవ పుణ్యనామ - కామేశ్వరీతి కమలేతి మహేశ్వరీతి ।**
**శ్రీ శాంభవీతి జగతాం జననీ పరేతి - వాగ్దేవ తేతి వచసా త్రిపురేశ్వరీతి ॥** 5

**యఃశ్లోక పంచకమిదం లలితాంబికాయా - సౌభాగ్యదం సులలితం పఠతి ప్రభాతే ॥**

3. సోమవారం నాడు సాయంసంధ్యా సమయములో **లలిత సహస్రనామం పారాయణ** చేయవలెను.

4. సోమవారం రోజున ఈ క్రింది మంత్రములను 108 సార్లు పఠించవలెను.

1. ఓం నమశ్శివాయ 108 సార్లు పఠించవలెను.
2. మహామృత్యుంజయ మంత్రము

## మహామృత్యుంజయ మంత్రము



**శ్లో॥ ఓం త్ర్యంబకం యజామహే - సుగన్ధిం పుష్టి వర్ధనమ్ ఉర్వారు**
**కమివ బంధనాన్ మృత్యోర్ముక్షీ యమామృతాత్ ॥**

మృత్యుభయం కలిగినప్పుడు ఈ మంత్రమును జపించుట వలన మంచి జరుగును.

5. సోమవారం రోజున శివ పంచాక్షరీ స్తోత్రం పఠించవలెను.

## శివ పంచాక్షరీ స్తోత్రం



**నాగేంద్ర హారాయ త్రిలోచనాయ**
**భస్మాంగరాగాయ మహేశ్వరాయ**
**నిత్యాయ శుద్ధాయ దిగంబరాయ**
**తస్మైన కారాయ నమశ్శివాయ**
**మందాకినీ సలిల చందన చర్చితాయ**
**నందీశ్వర ప్రమథ నాథ మహేశ్వరాయ**
**మందార పుష్పబహు పుష్ప సుపూజితాయ**

తస్మైమకారాయ నమశ్శివాయశివాయ
గౌరీ వదనాబ్జ భృంగ
సూర్యాయ దక్షాధ్వర నాశకాయ
శ్రీ నీలకంఠాయ వృషధ్వజాయ
తస్మైశికారాయ నమశ్శివాయ
వశిష్ఠ కుంభోద్భవ గౌతమాది
మునీంద్ర దేవార్చిత శేఖరాయ
చంద్రార్క వైశ్వానర లోచనాయ
తస్మైవకారాయ నమశ్శివాయ
యక్ష స్వరూపాయ జటాధరాయ
పినాక హస్తాయ సనాతనాయ
సుదివ్య దేహాయ దిగంబరాయ
తస్మైయకారాయ నమశ్శివాయ
(పంచాక్షర మిదం పుణ్యం పఠేచ్ఛివ సన్నిధౌ శివలోక మవాప్నోతి శివేన సహమోదతే)

6. ప్రతిరోజు దుర్గాదేవి స్తోత్రం పఠించవలెను.

## దుర్గాదేవి స్తోత్రం



1. దుర్గా దుర్గార్తిశమనీ దుర్గాపద్వినివారిణీ
దుర్గమచ్ఛేదినీ దుర్గసాధినీ దుర్గనాశినీ

2. దుర్గతోర్ధారిణీ దుర్గనిహంత్రీ దుర్గమాపహా
దుర్గమ జ్ఞానదా దుర్గదైత్యలోక దావానలా

3. దుర్గమా దుర్గమాలోక దుర్గమాత్మస్వరూపిణీ
దుర్గమార్గప్రదా దుర్గమవిద్యాదుర్గమాశ్రితా

4. దుర్గమా జ్ఞానసంస్థాన దుర్గమ ధ్యానవాసినీ
దుర్గమోహా దుర్గమగా దుర్గమార్థస్వరూపిణీః

5. దుర్గమాసుర సంహంత్రీ దుర్గమాయుధధారిణీ
దుర్గమాంగీ దుర్గమాతా దుర్గమ్యా దుర్గమేశ్వరీ
దుర్గభీమా దుర్గభామా దుర్గభా దుర్గధారిణీ
నామావళి మీమాంయస్తు దుర్గాయా మమమానవః

పఠేత్ సర్వభయాన్ముక్తో భవిష్యతి నసంశయః

పై వాటిలో ఏదో ఒకటి విధిగా పాటించవలను.

# 3. కుజ గ్రహం : (మంగళవారం ప్రీతికరం)

## పఠించవలసిన స్తోత్రములు

1. మంగళవారము రోజున శివాలయములో వున్న నవగ్రహ మండలములో వున్న కుజగ్రహపాదముల వద్ద ఎరుపు రంగు పూలు సమర్పించి, ఎర్రవత్తులతో దీపారాధన చేసి, నవగ్రహ స్తోత్రములలో 3వది యైన కుజగ్రహ స్తోత్రం 7 సార్లు పఠించవలెను.

## కుజగ్రహ స్తోత్రం

ధరణీగర్భ సంభూతం విద్యుత్కాంతి సమప్రభమ్
కుమారంశక్తి హస్తంతం మంగళం ప్రణమామ్యహమ్ ॥

2. మంగళవారమునాడు ఈ క్రింది ఋణ విమోచక అంగారక స్తోత్రమును గాని లేదా శ్రీ సుబ్రహ్మణ్యాష్టకంగాని ఉదయము, సాయంత్రము పఠించవలెను.

## ఋణవిమోచక అంగారక స్తోత్రము

శ్రీ అంగారక స్తోత్రమహామంత్రస్య గౌతమఋషిః అనుష్టుప్ ఛందః
అంగారకో దేవతా మమఋణ విమోచనార్ధే జపేవినియోగః

ధ్యానమ్ :

రక్తమాల్యాంబరధరం శూలశక్తిగదాధరః
చతుర్భుజో మేషగతో వరదశ్చ ధరాసుతః
మంగళో భూమిపుత్రశ్చ ఋణహర్తాధనప్రదః
అంగారక మహీపుత్ర భగవాన్ భక్తవత్సల
నమోస్తుతే మమాశేష ఋణమాశువినాశయ
రక్తగంధైశ్చ పుష్పైశ్చధూప దీపైర్గుడోదనైః
మంగళం పూజయిత్వాతు మంగళా నిసర్వదా
ఏకవింశతి నామాని పఠిత్వాతు తదంతికే
ఋణరేఖాః ప్రకీర్తవ్యా అంగారేణ తదగ్రతః
తాశ్చప్రమార్జయే త్పశ్చాత్ వామపాదేన సంస్పృశన్
లోహితో లోహితాక్షశ్చ సామగానాం కృపాకరః
ధరాత్మజః కుజో భౌమో భూమిరోభూమి నందనః
అంగారకో యశ్చైవ సర్వరోగాపహారకః
వృష్టీః కర్తాచ హర్తా చ సర్వదైవేశ్చ పూజితః
ఏతాని కుజనామాని నిత్యం పఠేత్యః ప్రయత్నం
ఋణం నజాయతే తస్యధనం ప్రాప్నోత్య సంశయః

మం॥ ఓం అగ్ని ర్మూర్ధా దివః కకుత్పతిః పృథివ్యా
అయం అపాగ్ం రేతాగ్ం సి జిన్వతి.

ఈ మూల మంత్రాన్ని రోజూ 108 సార్లు 41 రోజులు జపించిన ఎడల ఋణ విమోచనం పొందుతారు.

## శ్రీ సుబ్రహ్మణ్యాష్టకము



హే స్వామినాథ కరుణాకర దీనబంధో । శ్రీ పార్వతీశ ముఖపంకజ పద్మబంధో ।
శ్రీ శాది దేవగణ పూజిత పాదపద్మ । వల్లీసనాథ మమ దేహి కరావలంబమ్ ॥ 1

దేవాది - దేవసుత దేవగణాధినాథ । దేవేంద్రవంద్య మృదుపంకజ మంజుపాద ।
దేవర్షి నారదమునీంద్ర సుగీతకీర్తి । వల్లీసనాథ మమ దేహి కరావలంబమ్ ॥ 2

నిత్యాన్నదాన నిరతాఖిల రోగహారిన్ । భాగ్య ప్రదాన పరిపూరిత భక్తకామ ।
శ్రుత్యాగమ ప్రణవ వాచ్య నిజస్వరూప । వల్లీసనాథ మమ దేహి కరావలంబమ్ ॥ 3

క్రౌంచాసురేంద్ర పరిఖండన శక్తి శూల । చాపాది శస్త్ర పరిమండిత దివ్యపాణే ।
శ్రీ కుండలీశ ధృత తుండ శిఖీంద్రవాహ । వల్లీసనాథ మమ దేహి కరావలంబమ్ ॥ 4

దేవాదిదేవ రథమండల మధ్యమేత్య । దేవేంద్ర పీఠ నగరం ధృఢ చాపహస్తం ।
శూరం నిహత్య సురకోటిభి రీడ్యమాన । వల్లీసనాథ మమ దేహి కరావలంబమ్ ॥ 5

హారాదిరత్న మణియుక్త కిరీటహార । కేయూర కుండల లసత్క వచాభిరామ ।
హేవీర తారక జయామర బృందవంద్య । వల్లీసనాథ మమ దేహి కరావలంబమ్ ॥ 6

పంచాక్షరాది మను మంత్రిత గాంగతోయైః । పంచామృతైః ప్రముదితేంద్ర ముఖైర్మునీంద్రైః ।
పట్టాభిషిక్తి హరియుక్త పరాసనాథ । వల్లీసనాథ మమ దేహి కరావలంబమ్ ॥ 7

శ్రీ కార్తికేయ కరుణామృత పూర్ణదృష్ట్యా । కామాదిరోగ కలుషీకృత దుష్టచిత్తం ।
సిక్త్వాతు మా మవ కళాధరకాంతకాంత్యా వల్లీసనాథ మమ దేహి కరావలంబమ్ ॥ 8

సుబ్రహ్మణ్యాష్టకం పుణ్యం యే పఠంతి ద్విజోత్తమాః । తే సర్వే ముక్తి మాయాంతి సుబ్రహ్మణ్య ప్రసాదతః॥ 9

సుబ్రహ్మణ్యాష్టక మిదం ప్రాత రుత్థాయ యః పఠేత్ । కోటిజన్మకృతం పాపం తత్ క్షణా దేవ నశ్యతి ॥ 10

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి శ్లోకం



గాంగేయం వహ్ని గర్భం శరవణజనితం జ్ఞానశక్తిం కుమారం
బ్రహ్మణ్యం స్కందదేవం గుహమమలమిదం రుద్రతేజ స్వరూపం
సేనాన్యం తారకఘ్నం గురుమచలమిదం కార్తికేయం షడాశ్యం
సుబ్రహ్మణ్యం మయూర ధ్వజరథ సహితం దేవదేవం నమామి
సేనాధిప మహాబాహో షణ్ముఖేశ్వరనందన
మయూర వాహన స్వామిన్ శక్తి ద్వయసమన్విత కరుణాకర భక్తేష్ట వరదాద్రి సుతాసుత
ద్విషడ్భుజ కుమారత్వం ప్రసన్నోభవ సర్వదా ॥

## నాగ నవనామాలు

(పుట్టకు పాలు పోసినపుడు చెప్పుకునే శ్లోకము)



అనంత వాసుకీ శేషం పద్మనాభంచ కంబలమ్
శంఖపాలం ధృత రాష్ట్రం తక్షకం కాళీయం తథా
ఏతాని నవనామాని నాగానాంచ మహాత్మనామ్
సాయంకాలే పఠేన్నిత్యమ్ ప్రాతఃకాలే విశేషతః
తస్య విషభయమ్ నాస్తి సర్వత్ర విజయీ భవేత్

# 4. బుధ గ్రహం : (బుధవారం ప్రీతికరం)

## పఠించవలసిన స్తోత్రములు

1. బుధవారము రోజున నవగ్రహమండలములోని బుధ గ్రహము వద్ద పచ్చని లేత నీలపు వర్ణము కల్గిన పూలు పాదముల వద్ద సమర్పించి, ఆకుపచ్చ వత్తులతో దీపారాధన చేసి, బుధ గ్రహ స్తోత్రమును భక్తి, శ్రద్ధలతో 17 సార్లు పఠించవలెను.

## బుధగ్రహ స్తోత్రం

ప్రియంగు కలికాశ్యామం రూపేణా ప్రతిమంబురం
సౌమ్యం సౌమ్య గుణోపేతం తం బుధం ప్రణమామ్యహం

ఇవిగాక ఈ క్రింది స్తోత్రములలో ఏదో ఒకటి పారాయణ చేయవలెను.

1. విష్ణుసహస్రనామ స్తోత్రం
2. విష్ణు శతనామ స్తోత్రం

## విష్ణు శతనామ స్తోత్రమ్



వాసుదేవం హృషీకేశం వామనం జలశాయినం ।
జనార్ధనం హరిం కృష్ణం శ్రీ వక్షం గరుడధ్వజం ॥ 1

వరహం పుండరీకాక్షం నృసింహం నరకాంతకం ।
అ వ్యక్తం శాశ్వతం విష్ణుం అనంత మజ మవ్యయం ॥ 2

గోవర్ధనోద్ధరం దేవం భూధరం భువనేశ్వరం ।
వేత్తారం యజ్ఞ పురుషం యజ్ఞేశం యజ్ఞవాహకం ॥ 3

చక్రపాణిం గదాపాణిం శంఖపాణిం నరోత్తమం ।
వైకుంఠం దుష్టదమనం భూగర్భం పీతవాససం ॥ 4

త్రివిక్రమం త్రికాలజ్ఞం త్రిమూర్తిం నందికేశ్వరం ।
రామం రామం హయగ్రీవం భీమం రౌద్రం భవోద్భవం ॥ 5

శ్రీపతిం శ్రీధరం శ్రీశం మంగళం మంగళాయుధం ।
దామోదరం దయో పేతం కేశవం కేశసూదనం ॥ 6

వరేణ్యం వరదం విష్ణుం ఆనందం వసుదేవజం ।
హిరణ్యరేతసం దీప్తం పురాణం పురుషోత్తమం ॥ 7

సకలం నిష్కళం శుద్ధం నిర్గుణం గుణశాశ్వతం ।
హిరణ్య తనుసంకాశం సూర్యాయుత సమప్రభం ॥ 8

మేఘశ్యామం చతుర్బాహుం కుశలం కమలేక్షణం ।
జ్యోతిరూప మరూపంచ స్వరూపం రూపసంస్థితం ॥ 9

సర్వజ్ఞం సర్వరూపస్థం సర్వేశం సర్వతో ముఖం ।
జ్ఞానం కూటస్థ మచలం జ్ఞానప్రదం పరమం ప్రభుం ॥ 10

యోగీశం యోగవిష్ణాతం యోగినం యోగ రూపిణం ।
ఈశ్వర సర్వభూతానాం వందే భూతమయం ప్రభుం ॥ 11

ఇతి నామశతం దివ్యం వైష్ణవం ఖలు పాపహం ।
వ్యాసేన కథితం పూర్వం సర్వపాప ప్రణాశనం ॥ 12

యఃపఠేత్ ప్రాతరుత్థాయ సభవే ద్వైష్ణవోనరః ।
సర్వపాపవిశుద్ధాత్మా విష్ణు సాయుజ్య మవాప్నుయాత్ ॥ 13

చాంద్రాయణ సహస్రాణి కన్యాదాన శతానిచ ।
గవాంలక్షసహస్రాణి ముక్తీభాగీ భవేన్నర ॥ 14

అశ్వమేధాయుతం పుణ్యం ఫలం ప్రాప్నోతి మానవః ॥ 15

## శ్రీ గరుడ శ్లోకం



కుంకుమాంకిత వర్ణాయ - కుందేందు ధవళాయచ
విష్ణు వాహన నమస్తుభ్యం - పక్షిరాజాయతే నమః

## శ్రీ మహావిష్ణు శ్లోకములు



శ్లో ॥ శాంతాకారం - భుజగశయనం - పద్మనాభం సురేశం -
విశ్వాకారం - గగన సదృశం - మేఘ వర్ణం - శుభాంగం
లక్ష్మీకాంతం - కమల నయనమ్ - యోగిహృద్యానగమ్యం
వందే విష్ణుం - భవభయ హరం - సర్వలోకైక నాథం ॥

శ్లో॥ ఎవ్వనిచే జనించు జగమెవ్వని లోపల నుండు లీనమై
ఎవ్వని యందుడిందు పరమేశ్వరుడెవ్వడు మూల కారణం
బెవ్వడనాది మధ్యలయుడెవ్వడు సర్వము తానయైన వా
డెవ్వడు వానినాత్మ భవునీశ్వరునే శరణంబు వేడెదన్ ॥

శ్లో॥ నీ పాదకమల సేవయు - నీ పాదార్చకుల తోడి నెయ్యమునితాం ।
తపార భూత దయయును - దాపసమందార నాకు దయ సేయ గదే ॥

శ్లో॥ ఆదినారాయణం విష్ణుం - బ్రహ్మణ్యంచ విశిష్టకం ।
శ్రీరామం మారుతిం వందే - రామదాసం జగద్గురుం ॥

శ్లో॥ సశంఖ చక్రం సకిరీట కుండలం - సపీత వస్త్రం - సరసీ రుహేక్షణమ్ ।
సహార వక్షఃస్థల శోభి కౌస్తుభవం - నమామి విష్ణుం శిరసా చతుర్భుజం ॥

## సరస్వతీ ద్వాదశ నామ స్తోత్రం



శ్లో॥ సరస్వతీ మయం దృష్ట్వా వీణా పుస్తక ధారిణీ
హంస వాహన సమాయుక్తా విద్యాదాన కరీమమ

శ్లో ॥ ప్రథమం భారతీనామ ద్వితీయం చ సరస్వతీ
తృతీయం శారదాదేవి చతుర్థం హంసవాహనా

శ్లో॥ పంచమం జగత్ ఖ్యాతాం షష్ఠం వాగేశ్వరీ తథా
కౌమారీ సప్తమం ప్రోక్తం అష్టమం బ్రహ్మచారిణీ

శ్లో॥ నవమం బుద్ధి దాత్రీచ దశమం వరదాయినీ
ఏకాదశం క్షుద్రఘంటా ద్వాదశం భువనేశ్వరీ

శ్లో॥ బ్రాహ్మీ ద్వాదశ నామాని త్రిసంధ్యం యః పఠేన్నరః
సర్వసిద్ది కరోతస్య ప్రసన్నా పరమేశ్వరీ

## శ్రీ సుదర్శన కవచము

ప్రత్యేకముగా బుధుడు, కన్యారాశిలో ప్రవేశించు కాలమున లేదా ఆశ్లేష, జ్యేష్ఠ, రేవతి నక్షత్రాలలో సంచరించు కాలమున సుదర్శన కవచం పారాయణం చేయవలెను.



సౌదర్శనుజ్జహనా దిశి విదిశి తిరస్కృత్య సావిత్రీమర్చిః
బాహ్యా బాహ్యాన్ధకారక్షత జగదగదజ్కార భూమ్నా స్వధామ్నా
ధ్వోఃఖర్జూదూర గర్జ దివబుధ రిపు వధూ కంఠ వైకల్య కల్యా
జ్వాలా జాజ్వల్యమానా వితరతు భవతాతం వీప్సయాభీప్సితాని ॥

యస్యస్మరణ మాత్రేణ విత్రవన్తి సురారయః ।
సహస్రార! నమస్తుభ్యం విష్ణు పాణితలాశ్రయ ॥ 1

శృణు ష్వేహ ద్విజశ్రేష్ఠ! పవిత్రం పరమాద్భుతం ।
సౌదర్శనం తు కవచం దృష్ట దృష్టార్థ సాధకమ్ ॥ 2

శిర స్సుదర్శనః పాతు లలాటం చక్రనాయకః ।
ఘ్రాణం పాతు మహాదైత్యరిపు రవ్యాత్ దృశౌ మమ ॥ 3

సహస్రార శ్రుతింపాతు కపోలం దేవవల్లభః ।
విశ్వాత్మా పాతు మే వక్త్రం జిహ్వాం విద్యామయో హరిః ॥ 4

కంఠం పాతు మహాజ్వాలః స్కంధే దివ్యాయుధేశ్వరః ।
భుజౌ మే పాతు విజయీ కరౌ కైటభనాశనః ॥ 5

షట్కోణ సంస్థితః పాతు హృదయం ధామ మామకం ।
మధ్యంపాతు మహావీర్య త్రినేత్రోః నాభిమండలమ్ ॥ 6

సర్వాయుధమయం పాతు కటిం శ్రోణీం మహాద్యుతిః ।
సోమసూర్యాగ్నినయనః ఊరూ పాతు చ మామకౌ ॥ 7

గుహ్యంపాతు మహామాయాః జానునీ తు జగత్పతిః ।
జంఘే పాతు మమాజస్రం అహిర్బుధ్న్యః సుపూజితః ॥ 8

గుల్ఫౌ పాతు విశుద్ధాత్మా పాదౌ పరపురంజయః ।
సకలాయుధ సంపూర్ణః నిఖిలాంగం సుదర్శనః ॥ 9

య ఇదం కవచం దివ్యం పరమానంద దాయినం ।
సౌదర్శన మిదం యో వై సదా శుద్ధః పఠే న్నరః ॥ 10

తుస్యార్థ సిద్ధి ర్విపులా కరస్థా భవతి ధ్రువం ।
కూష్మాండచండ భూతాద్యాః యేచ దుష్టాః గ్రహా త్కృతాః ॥ 11

పలాయన్తే నిశం భీతాః వర్మణోస్య ప్రభావతః ।
కుష్టాపస్మార గుల్మాద్యాః వ్యాధయః కర్మ హేతుకాః ॥ 12

నశ్యన్త్యే తన్మంత్రితాంబుపానాత్ సప్తదినావధి ।
అనేన మంత్రితాం మత్స్నాం తులసీమూల సంస్థితామ్ ॥ 13

లలాటే తిలకం కృత్వా మోహయేత్ త్రిజగ న్నరః ।
వర్మణోస్య ప్రభావేన సర్వాన్కామా నవాప్నుయాత్ ॥ 14

సుదర్శన కవచం సంపూర్ణమ్ ॥

ఈ స్తోత్రము నేను రాసింది కాదు –
పరమహంసపరివ్రాజకులు శ్రీమన్నారాయణ స్వరూపులు రచించినది. మీ కొరకు పొందుపరిచాను.
ధ్యానం : శాంతం పద్మాసనస్థం నమామి ॥

## 5. గురు గ్రహం : (గురువారం ప్రీతికరం)

### పఠించవలసిన స్తోత్రములు

1. గురువారము రోజున నవగ్రహ మండలములోని గురు గ్రహము పాదాలవద్ద పసుపు పచ్చని పుష్పములను వుంచి, పసుపు పచ్చని వత్తులతో దీపారాధన చేసి, ఈ క్రింది గురుస్తోత్రం 16 సార్లు పఠించవలెను.

2. ప్రతిరోజు గురుస్తోత్రం, వేదవ్యాస స్తుతి చదువవలెను.

### గురు శ్లోకం

దేవానాంచ ఋషీణాంచ గురుకాంచన సన్నిభమ్
బుద్ధిభూతం త్రిలోకేశమ్ తం గురుం ప్రణమామ్యహం

### వేదవ్యాస స్తుతి



నమోస్తుతే వ్యాస విశాల బుద్ధే పుల్లార విందా యత పత్రనేత్ర
యేనత్వ యా భారతతైల పూర్ణం ప్రజ్వాలితో జ్ఞానమయ ప్రదీపః

3. గురువారం రోజున కృష్ణాష్టకము పఠించవలెను.

## శ్రీకృష్ణాష్టకమ్



1. వసుదేవ సుతం దేవం కంస చాణూరమర్దనమ్
దేవకీ పరమానన్దం కృష్ణం వన్దే జగద్గురుమ్

2. అతసీ పుష్ప సంకాశం, హార - నూపుర శోభితమ్
రత్న కంకణ కేయూరం కృష్ణం వన్దే జగద్గురుమ్

3. కుటిలాలక సంయుక్తం పూర్ణచంద్ర నిభాననమ్
విలసత్కుణ్డల ధరం దేవం కృష్ణం వన్దే జగద్గురుమ్

4. మందారగంధ సంయుక్తం చారుహాసం చతుర్భుజమ్
బర్హిపింఛావ చూడాంగం, కృష్ణం వందే జగద్గురుమ్

5. ఉత్ఫుల్ల పద్మపత్రాక్షం నీల జీమూత సన్నిభమ్
యాదవానాం శిరోరత్నం కృష్ణం వన్దే జగద్గురుమ్

6. రుక్మిణీ కేళి సంయుక్తం పీతాంబర సుశోభితమ్
అవాప్త తులసీ గంధం కృష్ణం వందే జగద్గురుమ్

7. గోపికానాం కుచద్వన్ద్వ కుంకుమాంకిత వక్షసం
శ్రీ నికేతం మహేష్వాసం కృష్ణం వందే జగద్గురుమ్

8. శ్రీ వత్సాంకం మహోరస్కం వనమాలా విరాజితం
శంఖ చక్రధరం దేవం కృష్ణం వందే జగద్గురుమ్

9. కృష్ణాష్టకం మిదం పుణ్యం ప్రాతరుత్థాయ యః పఠేత్
కోటి జన్మకృతం పాపం స్మరణేన వినశ్యతి

4. నెలలో వచ్చు జన్మనక్షత్రం రోజున శివాలయమునకు వెళ్ళి, నందీశ్వర స్తుతి, మహామృత్యుంజయ మంత్రం 108 సార్లు పఠించవలెను.

5. గురువారము రోజున శివస్తోత్రము పఠించవలెను.

## 7. శ్రీ శివస్తోత్రం



శ్లో ॥ వందే శంభుమూమాపతిం - సుర గురం వందే జగత్కారణం
వందే పన్నగ భూషణం - మృగధరం - వందే పశూనాం పతిం ।
వందే సూర్య శశాంక వహ్ని నయనం - వందే ముకుంద ప్రియం
వందే భక్త జనాశ్రయంచ వరదం - వందే శివం శంకరం ॥

6. నిత్యము సుదర్శన కవచము పారాయణము చేయవలెను.

వచ్చే సంచికలో మిగతా గ్రహముల స్తోత్ర పారాయణ వ్రాస్తాను.

**ఓం తత్సత్ సర్వేజనా సుఖినోభవంతు**

ఈ పై విషయములు వ్రాయుటకు నాకు అవకాశం యిచ్చిన తెలుగు అసోసియేషన్ (సిడ్నీ) (ఆస్ట్రేలియా) వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను.




రచయిత :
పి.వి.యల్.కె.ప్రసాద్,
జ్యోతిష్యరత్న,
అయోధ్యానగర్ - 20-3/1-34,
గాంధీనగర్ (పి.ఓ.)
విజయవాడ - 520 003.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము,
ఇండియా.


విజయవాడ,
12/09/2018


Email : prasadastrologer.pp43@gmail.com
Cell: No. +61 9000909146


❖❖❖❖❖




# లేచినవేళ!

-శ్రీ పెయ్యేటి రంగారావు, హైద్రాబాద్

త్రిపుండ్రానికి శకునాలన్నా, తారాబలాలు, చంద్రబలాలు అన్నా అస్సలు నమ్మకం లేదు. కాని పెళ్ళయి, భద్ర తన జీవితంలోకి ప్రవేశించినప్పటినించి నమ్మక తప్పటల్లేదు. కాఫీ తాగుతూ టి.వి.లో ఈరోజు రాశిఫలాలు అన్న కార్యక్రమం చూస్తున్నాడు. తనది తులారాశి. 'ఈరోజు తులారాశి వారికి తలపెట్టిన పనులలో విఘ్నాలు, కార్యభంగం కలుగుతాయి. కాని ప్రేమవ్యవహారాలలో విజయం సాధిస్తారు.' అని చెబుతున్నాడు. త్రిపుండ్రానికి నవ్వు వచ్చింది. 'అసలు ఇవాళ తను ఏ పనిలోను 'తల' పెట్టడు గాక పెట్టడు. అందుకని విఘ్నాలు కలిగే ప్రసక్తే లేదు. ఇక ప్రేమ వ్యవహారాలా? బాగానే వుంది. ఉన్న ఒక్క భార్యతోనే వేగలేకపోతున్నాడు. ఇంకా ఏం ప్రేమవ్యవహారాలు?' అనుకున్నాడు. విషయానికి వస్తే......

ఆఫీసుకి టైముకి చేరుకోవాలని త్రిపుండ్రం ప్రతిరోజూ హడావిడి పడుతూనే వుంటాడు. కాని భద్ర అతడికి ఏనాడూ సహకరించదు. ఆరున్నరకల్లా కాఫీ తాగుదామనుకుంటే, ఏడున్నరకి గాని కాఫీ ఇవ్వదు. అతడికి కాఫీ తాగితే గాని ప్రకృతి నించి పిలుపు రాదాయె! ఎనిమిదిన్నరకల్లా ఫలహారం చేద్దామంటే తొమ్మిది దాటితే గాని ఫలహారం ప్లేట్ లోకి రాదు. తొమ్మిదింబావుకల్లా కార్యాలయానికి బయలుదేరదామనుకుంటే, తొమ్మిదిన్నర దాటితే గాని బోజనం క్యారియర్ చేతికివ్వదు.

ఒకరోజు హడావిడిగా బయలుదేరి సిటీబస్ ఎక్కేసాడు. కండక్టర్ టికట్ అడిగేసరికి చొక్కాజేబు తడుముకున్నాడు. అందులో పర్సు లేదు. అప్పుడు గుర్తు వచ్చింది. పనిమనిషికి జీతం ఇస్తున్నానంటూ, భద్ర తన జేబు మీద పొద్దున్న దాడి చేసింది. ఐతే తిరిగి పర్సు జేబులో పెట్టలేదన్న మాట! పర్సు మర్చిపోయానని చెప్పి హడావిడిగా బస్సు దిగుతూంటే సాటి ప్రయాణీకుల పకపకలు, ఇకఇకలు. అవి చాలదన్నట్లు, ఒకడు అంటున్నాడు. 'అసలు చెకింగ్ సరిగ్గా ఎక్కడ జరుగుతోందండీ? సిటీబస్సుల్లో రోజూ ఇలాంటి బేవర్సుగాళ్ళు చాలామందే తిరుగుతూ వుంటారు.' త్రిపుండ్రం అతడికేసి కోపంగా చూసి బస్సు దిగిపోయాడు.

ఇప్పుడేం చెయ్యడం? ఇంటికి గాని వెడితే రామరావణ యుద్ధం తప్పదు. అంతకన్నా కొంచెం స్తిమితపడ్డాక ఇంటికి వెళ్ళేనే నయం. ఇంక ఆఫీసుకు వెళ్ళే పరిస్థితి లేదు. నడిచి వెళ్ళాలంటే రెండుగంటలు పడుతుంది. అప్పటికి చేరుకున్నా ఉపయోగం ఉండదు. తన సెలవులన్నీ ఎప్పుడో వాడేసాడు. ఇప్పుడు ఇవాళ జీతం నష్టం తప్పదు. ఉసూరుమంటూ దగ్గర్లో ఏదో పార్కు కనిపిస్తే అక్కడికెళ్ళి నీడ చూసుకుని ఒక బెంచి మీద తిష్టవేసాడు. జేబులోంచి సెల్ ఫోన్ తీసాడు. దాంట్లో ఏదో గేమ్ సీరియస్ గా ఆడుతూ కూర్చున్నాడు. ఒక గంట గడిచింది. ఇంక బోర్ కొట్టింది. సరే, చేసేదేముంది, పోనీ, లంచ్ చేసేద్దామనుకుని లంచ్ బాక్స్ తెరిచాడు. అబ్బ, అన్ని వంటకాలూ ఘుమఘుమలాడి పోతున్నాయి. 'భద్రా! ఐ లవ్ యూ వోయ్!' అని మనసులో అనుకుంటూ హాయిగా గిన్నెలన్నీ ఖాళీ చేసి తృప్తిగా త్రేన్చాడు. వాటర్ బాటిల్ తెరిచి, కాసిని మంచి నీళ్ళు తాగాడు. తరవాత చెయ్యి కడుక్కున్నాడు. బాటిల్ మూత పెట్టి, చెయ్యి తుడుచుకుందామని రుమ్మాలు తీయడానికి ఫేంటు జేబులో చెయ్యి పెట్టాడు. రుమ్మాలు తీస్తుంటే ఏదో వస్తువు కిందపడింది. ఏమిటా అని చూస్తే అది తన పర్సు! అంటే ఆవిడ గారు చొక్క జేబులోంచి పర్సు తీసి, తిరిగి చొక్కా జేబులో పెట్టకుండా ఫేంటు జేబులో కుక్కిందన్నమాట! కోపంగా 'ఓయ్

భద్రకాళీ! ఐ హేట్ యూ!' అని మనసులో అనుకున్నాడు. కాసేపయ్యాక కోపం తీవ్రత తగ్గింది. ఐనా తనకి మాత్రం బుద్ధుండవద్దూ? చొక్కా జేబులో పర్సు కనపడకపోతే ఫేంటు జేబులు కూడా వెతికి వుండవచ్చు కదా?

సామానంతా సర్దుకుని సిటీబస్ ఎక్కేసి ఇంటికి చేరుకున్నాడు.

భద్ర తలుపు తీస్తూ, 'ఇదేమిటి, మధ్యాహ్నమే ఇంటికి వచ్చేసారు?' అంది ఆశ్చర్యంగా.

త్రిపుండ్రం ఏమనాలో తెలియక, వెకిలిగా నవ్వుతూ, 'నీ మీద ధ్యాస మళ్ళిందోయ్ భార్యామణీ!' అన్నాడు.

భద్ర చిరునవ్వుతో మూతి మూడు వంకర్లు తిప్పి 'బాగానే వుంది సంబడం' అంటూ లోనికి నడిచింది.

❖❖❖❖❖









❖❖❖❖❖



❖❖❖❖❖

# వడ్లగింజలో బియ్యపుగింజ

-శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి, హైద్రాబాద్

' హలో......'

' హలో! హలో........'

' హలో....హలో.....భారతీ!.......'

' ఆ! హలో.......అమ్మా! నువ్వా!........బాగున్నావా? కాళ్ళనొప్పులు తగ్గాయా? ఏమిటీ, ఈ మధ్య ఫోను చేయడంలేదు? నాకేమో కంగారుగా వుంటోంది. బామ్మ, చెల్లి, శ్రావణి ఎలా వున్నారు? ఉండు, స్పీకర్ ఆన్ చేస్తా. సతీష్ కూడా వింటాడు. ఊ, మాట్లాడు.'

' మీరంతా ఎలా వున్నారు?'

' అంతా బాగానే వున్నాం. మీరెలా వున్నారు? ఈమధ్య ఫోను డెడ్డయింది.'

' ఔను భారతీ. మా ఫోనూ డెడ్డయింది. నీ మాట వినిపించటల్లా. గట్టిగా మాట్లాడు.'

' చాలా గట్టిగా గొంతు చించుకు మాట్లాడుతున్నా. మీ ఫోను ఫాల్టేమో! బాగా డిస్టర్బెన్స్ కూడా వస్తోంది.'

' రోజా ఎలా వుంది? ఏమన్నా సంబంధాలు చూస్తున్నారా?'

' ఆ? ఏమిటీ..........? రోజాకా? అప్పుడే పెళ్ళేమిటమ్మా? ఇంటర్ పరీక్షలు మొన్నేగా రాసింది? ఐనా పాతకాలంలోలా మాట్లాదతావేమిటి? ఇప్పటి రోజుల్లో ఆడపిల్లలు కూడా పెద్దచదువులు చదివి, అమెరికాలు, ఆస్ట్రేలియాలు వెడుతున్నారు. ఇప్పుడు ఎమ్.సెట్.కోచింగ్ తీసుకుంటోంది. ఉదయం నించి, సాయంత్రం దాకా ట్యూషను. ఆ సిటీబస్సుల్లో వెళ్ళిరావడం. ఒకటే తిరుగుడై పోతోంది. ఈమధ్య నాలుగు రోజులనించి బాగా ఫీవర్ గా కూడా వుంటోంది. అలాగే నీరసంగా ట్యూషన్లకెడుతోంది. వెళ్ళద్దని చెప్పినా వినదు.'

' డాక్టరుకి చూపించి మందులు వాడు.'

' ఆ....ఆ....మందులు బలవంతంగా మింగిస్తున్నాంలే. నువ్వేం కంగారు పడకు. సరిగా తిండి తినదు. చెబితే కోపం. నా మాటంటే లెక్క లేకుండా పోతోంది ఈ ఇంట్లో ఎవరికీ. మీ అల్లుడుగారు కాన్ ఫరెంసుకి అమెరికా వెళ్ళారు. ఇంకో నెల్లాళ్ళు అక్కడే వుండాలి. ఇక ఇంటి సంగతులేం పట్టించుకుంటారు? ఇంటా బయటా అన్ని పనులూ నేనే చూసుకోవాలి.'

' సతీష్ ఎలా వున్నాడు?'

' సతీషా? వాడికేం, బాగానే వున్నాడు. ఏ.జి.బి.ఎస్ సి.లో చేరాడు. బానే చదువుతున్నాడు. అన్నట్టు రమణికి

సంబంధాలు చూస్తున్నారా? నాన్నగారు కేంపు నించి వచ్చాక ఒకసారి ఫోను చెయ్యమను. చాలా రోజులైంది మాట్లాడి. అన్నట్టు సెల్ కొన్నారట కదా? ఫోను చెయ్యచ్చుగా? సరే, ఉంటా. ఫోను సరిగా వినిపించటల్లా. బాగా గరగర సౌండ్ వస్తోంది. మళ్ళీ ఎక్స్ ఛేంజి వాళ్ళకి కంప్లైంట్ ఇయ్యి.'

*************************

' ఊ, హలో......'

' హలో, భారతీ, ఏమిటీ, అంత డల్ గా మాట్లాడుతున్నావు?'

' ఏమీ లేదు. మనసేం బాగా లేదు. అందుకే మాట్లాడలేక పోతున్నాను.' (వెక్కి వెక్కి ఏడుస్తోంది)

' భారతీ, భారతీ! ఏమైందమ్మా?'

' రోజీ పోయింది.'

' అయ్యో, ఎలా?'

' .................'

' హలో.....హలో.....హలో, హలో.......ఊ, మళ్ళీ ఈ పాడుఫోను డెడ్డయినట్లుంది.'

********************

' రోజా పోయిందని ఫోన్లో చెప్పగానే నా మనసాగలేదే తల్లీ. ఫోన్లో నీ మాటతీరు చూసి భయమేసిందే అమ్మా. మీ నాన్నగారు రాగానే వెంటనే ఇంటికి తాళం పెట్టి టాక్సీ చేసుకుని బయలుదేరాం. అయ్యో, ఈ వయసులో నీకెంత కష్టం కలిగిందే అమ్మా! అదేం డాక్టరమ్మా? ఆ మాత్రం జ్వరం కూడా తగ్గించలేక పోయాడా? సిటీలో డాక్టర్లు బాగా డబ్బులు గుంజుతారు గాని, వైద్యం సరిగ్గా చెయ్యరు. ఫోన్లో రోజాకి జ్వరం అని చెప్పగానే నా మనసాగలేదు. వెంటనే వచ్చేద్దామనే అనుకున్నా. మళ్ళీ నువ్వు ఏ సంగతీ ఫోను చేసి చెప్పలేదు. నేనే నీకు ఫోను చేద్దామనుకుంటే, పాడు ఫోను, అదీ చచ్చూరుకుంది. మొన్న నీతో మాట్లాడుతుండగా ఫోను మళ్ళీ డెడ్డయింది. ఇంక పిన్నీ, బాబాయ్, అక్క, బావ, వదిన, అన్నయ్య అందరికీ రమణి సెల్ ఫోన్లో చెప్పింది. ఈపాటికి వాళ్ళూ బయలుదేరి వస్తూంటారు. కంగారు పడుతుందని అమ్మమ్మకి చెప్పలేదు. హయ్యో, హయ్యో! ఉట్టి జ్వరానికి ప్రాణం తీసుకుపోవాలా ఆ దేముడు? అప్పుడే నీకు నూరేళ్ళూ నిండాయా తల్లీ? నిన్ను నేనేమని ఓదార్చగలనే భారతీ? నీ బాధ ఎలా తీరుతుందే అమ్మా? హయ్యో, ఎంత ఘోరం జరిగిందే అమ్మా?'

' అయ్యో, అయ్యో! ఏమిటమ్మా భారతీ? టి.వి.లో న్యూస్ ఛానెల్ లో రోజా ఇంజక్షనుకి రియాక్షనొచ్చి పోయిందని వార్త చూసి స్పృహ తప్పి పడిపోయాను. తరవాత రమణి కూడా ఫోను చేసి చెప్పింది. అప్పుడు బాబాయిగారు ఎలాగో తీసుకొచ్చారు. ఇప్పుడు నీకీ కష్టమేమిటే అమ్మా?'

ఆటో దిగి లోపలికొస్తూనే పిన్ని శ్రావణి ఒకటే ఏడ్చేస్తోంది.

గుమ్మంలో మరో ఆటోలోంచి దిగుతూనే భారతి అన్న, వదిన వస్తూనే ఏడుపు లంకించుకుని, తర్వాత సాధింపుల భాగవతం మొదలుపెట్టారు.

' ఏం, రోజాకి ఒంట్లో బాగుండకపోతే మాకు కబురు చేయనక్కర్లేదా? అందరిళ్ళలోనూ ఫోనులున్నాయి. మాకు మాత్రం ఫోను చెయ్యరు. ముంబైలో వున్నంత మాత్రాన మేం రామనుకున్నారా? మేమంటే అసలెవరికీ గిట్టదు. పోనీ ముంబై తీసుకువస్తే అక్కడ మంచి వైద్యం చేయించే వాడినిగా? నాకు అక్కద డాక్టర్లందరూ తెలుసు. అన్నీ చేతులారా చేసుకుంటారు. మాట్లాడితే దేముడిని తిట్టేస్తారు. విధి అని, జాతకాలని, ఖర్మ అని, వాస్తు బాగాలేదని, దేముడే చేసాడని, మనకి ప్రాప్తం లేదని, ఋణం తీరిపోయిందని, ఇలా నోటికొచ్చిన చెత్త వాగుడు వాగి, ఆత్మవంచన చేసుకుంటూ బతికేస్తారు.. కాని మనం చేయాల్సిన ప్రయత్నాలు ఏవిధంగా చేస్తే బాగుంటుందో ఆలోచించి చెయ్యరు.'

' ఒరే అన్నయ్యా! అక్కయ్యసలే బాధలో వుంటే ఓదార్చాల్సింది పోయి నీ సాధింపులేమిట్రా? తరవాతందరూ ఇలాగే మాట్లాడతార్లే.' అంది రమణి.

' చూడమ్మా చూడు. ఆ రాక్షసి ఎలా మాట్లాడుతోందో! నేనన్న దాంట్లో తప్పేముంది?'

' అవున్రా. తప్పా, తప్పున్నరా? ఓమూల అది బాధలో వుంటే ఇప్పుడు సాధింపులు మొదలెడతావా? వుట్టి జ్వరానికి హైదరాబాద్ నించి ఎక్కడో ముంబైకి తీసుకురావాలా? అక్కడయితే బతుకుతుందా? ఒంట్లో బాగుండని పిల్లని అసలంత దూరం ఎలా తీసుకొస్తార్రా? అప్పుడయితే దార్లోనే ప్రాణం పోయుండేది. అప్పుడూ నువ్వు తిట్టుండేవాడివి. ఈమాత్రం జ్వరానికి ముంబై తీసుకు రావాలా, అక్కడే డాక్టర్లకి చూపించివుంటే దక్కేది కదా అని వుండేవాడివి. నాయనా! అందుకే విధిరాత అని, ప్రాప్తం లేదని, ఇలా అనేకరకాలుగా మనసుకి సర్ది చెప్పుకోవడం. విధి అంటే వేరేగా ఏమీ వుండదు. మనుషులు చేసే పాపకర్మల ననుసరించే బుద్ధి కూడా వుంటుంది. ఆ విధంగానే జాతకాలు కూడా రాయబడతాయి. విధి ఎలా వుంటుందో ముందరే తెలిసుంటే ఏ ప్రమాదాలూ జరగకుండా మనిషి ముందరే జాగ్రత్త పడతాడు. కాని జరగబోయేది ముందరే తెలిసుంటే మనిషెందుకవుతాడు? దేముడే అవుతాడు. పోనీ వైద్యం చేయించకుండా ఏంలేదుగా? అది మాత్రం ఏం చేస్తుంది? నాకు ఫోన్లో అన్నీ చెప్పిండీ.' తల్లి సర్దిచెప్పింది.

' ఔన్లే, అందరికీ అంటే ఫోనులు చేస్తావు. నాకైతే చెయ్యవు. నేనసలు అమెరికా ఛాన్ సు వచ్చి వెళిపోతానంటే, నిన్ను చూడకుండా వుండలేను, వద్దు, ఇండియాలోనే వుండు అంటూ నన్ను వెళ్ళనివ్వలేదు. నీగురించి అన్నీ వదులుకుని ఇండియాలోనే వుండిపోయాను. ఐనా నన్నెవరూ లెక్క చెయ్యరు.'

' మా ఫోనూ చచ్చూరుకుంది నాయనా. నిన్ననే బతికింది. పైగా నీకు ఫోను చెయ్యడం అంత బుద్ధితక్కువ పని ఇంకోటి లేదు. ఎప్పుడూ నీ ఫోనుకి ఎంగేజే తప్ప ఓల్డేజి రాదు. లేకపోతే, ఈ నంబరు ఒకసారి సరిచూసుకోండనో, ఈ నంబరు మీద ప్రస్తుతం ఏ టెలిఫోనూ పని చెయ్యటల్లేదనో, కవరేజి ఏరియాలో లేదనో, ప్రస్తుతం స్పందించుటలేదనో మూడు భాషల్లోనూ ఒక తియ్యని గొంతు వినిపిస్తుంది. ఇంక నీకేం ఫోను చెయ్యాలి? నువ్విక్కడుండి ఉద్ధరించేదేం లేదు. నీ సాధింపులు పడేకన్న అమెరికాయే వెళ్ళు.' తల్లి అంది.

తల్లి మాట్లాడే మాటలకి భారతి ఫక్కున నవ్వింది.

'అయ్యో భారతీ! అన్నయ్య మాటలు నువ్వేం పట్టించుకోకు. వాడలాగే అడ్డదిడ్డంగా వాగుతాడు. చూడు, ఎలా

నీరసపడిపోయావో. కొంచెం అన్నం తిను.'

'నాకేం, నేను బాగానే వున్నాను. మీరందరూ ఎందుకింతగా బాధపడుతున్నారో అర్థం కావటల్లేదు. ఈమాత్రానికి మీరందరూ రావాలా? ఎప్పటికైనా అందరం పోయేవాళ్లమే. కొన్నాళ్ళకి నేనూ చచ్చిపోతాను. నువ్వూ చచ్చిపోతావు. ఆ చెట్టూ పోతుంది. అదిగో, ఆ పెళ్ళే ఆవూ చచ్చిపోతుంది. ఈ పిల్లీ చచ్చిపోతుంది. ఆ ఆటోవాడూ చచ్చిపోతాడు. పుట్టిన ప్రతి జీవీ మరణించక తప్పదు. కాదంటే కొంచెం ముందూ వెనకా. అంతే. రైలు ప్రయాణం లాంటిదీ జీవితం. స్టేషను రాగానే దిగిపోతారు. ఎవరికెవరు? అంతా ఋణానుబంధం! అంతే. చచ్చిపోతే ఏమీ తెలియదు. దీర్ఘనిద్రలోకి పెళ్ళిపోతారు. బతికున్నవాళ్ళే పోయినోళ్ళకోసం ఏడుస్తారు. అల్లా ఎన్నేళ్ళేడుస్తారమ్మా? మిగతా పనులు చేయవద్దా? పోయినోళ్ళతో మనమూ పోతే ఈ ప్రపంచంలో ఎవరూ మిగలరు. ప్రతి చిన్న విషయానికీ అలా బాధ పడిపోతుంటే ముందుకు సాగలేం. మీ ఏడుపులూ, గొడవలతో నాకు పిచ్చెక్కేటట్లుగా వుంది. అసలు మీరందరూ వచ్చి ఎందుకేడుస్తున్నారో నాకు అర్థం కావటల్లేదు.' అంటూ భారతి కంచం నిండా అన్నం వడ్డించుకుని టేబులు మీద వున్న ఆవకాయ, కందిపొడి, ఆంధ్రమాతని అన్నీ శుభ్భరంగా కలుపుకుని, గడ్డ పెరుగు వేసుకుని సుష్టుగా భోంచేసి గదిలోకి పెళ్ళి హాయిగా ముసుగు తన్ని పడుకుంది.

భారతి వేదాంతధోరణికి అందరూ విస్తుపోయి చూస్తూ నిలుచుండి పోయారు. భారతి పరిస్థితి అర్థం కాక డాక్టర్ని పిలిపించారు. ఆయన మరేం ఫరవాలేదంటూ మందులు రాసిచ్చారు.

' ఈ డాక్టర్లు అలాగే అంటారమ్మా. ఎంత ప్రాణం మీదకొచ్చినా మరేం ఫరవాలేదనే అంటారు. భారతిని నేను ముంబై తీసికెళ్ళి మంచి డాక్టర్లకి చూపించి వైద్యం చేయిస్తానుండు.' అంటూ భారతి అన్న మోహను మళ్ళీ పాత పాట మొదలుపెట్టాడు.

భారతి సుష్టుగా భోంచేసి పడుకున్నా మిగతా అందరూ బాధలో భోజనాలు చేయక నీరసంతో పడుంటే, భారతి పిన్ని శ్రావణి అందరికీ టిఫిన్లు తినిపించి కాఫీలు ఇచ్చింది. అందరూ బాధ పడుతూంటే భారతి ఏ బాధా లేకుండా సుష్టుగా భోంచేసి హాయిగా పడుకోవడం - ఆమె వింత ప్రవర్తన ఎవరికీ ఏంఈ అర్థం కాలేదు.

ఇంతలో ఆటోలోంచి ఒక నడివయస్సాయన, పంజాబీ డ్రస్సు వేసుకున్న పదహారేళ్ళ అమ్మాయి దిగారు. ఆ అమ్మాయి చేతిలో కుక్కపిల్ల, మరో చేతిలో బుక్కు వున్నాయి. కుక్కపిల్లని ఒకటే ముద్దులాడుతోంది ఆ అమ్మాయి.

' అరే, అందరూ ఇక్కడే వున్నారే? పెళ్ళి సడెన్ గా కుదిరింది. వారం రోజులు కూడా టైము లేదు. శుభలేఖలు అందకపోయినా రమ్మని చెబుదామని ఫోను చేద్దామంటే......' లైన్ స్ ఆర్ బిజీ, డయల్ ఆఫ్టర్ సమ్ టైము' అంటూ ఓ అందమైన గొంతు వినిపిస్తూంటుంది. ఒక్కోసారి రేడియో ప్రోగ్రాంసు వినిపిస్తూంటాయి. మరోసారి క్రాస్ కనెక్షన్ స్ వినిపిస్తూంటాయి. అన్నయ్య కేంపులో ఉన్నారని ఆ మధ్య చెప్పావుగా? అక్కడికి ట్రై చేసాను. లక్కీగా దొరికాడు. కేంపు పూర్తి చేసుకుని అప్పుడే ఊరికి బయలుదేరుతున్నాడుట. పెళ్ళికి అందర్నీ రమ్మని చెప్పాను. పోనీలే, శుభలేఖలు అందక పెళ్ళికి రారేమోనని భయపడ్డాను. అన్నయ్య అందర్నీ తీసుకొచ్చాడు. నాకు చాలా సంతోషంగా వుంది.' అంటూ అందరికీ పెళ్ళి శుభలేఖలు ఇచ్చాడు భారతి బాబాయ్ కృష్ణమూర్తి.

కాని అతను చెప్పే మాటలు వినిపించుకోకుండా అసలు బాధ మర్చిపోయి, ' చిట్టిరాజా1 బుజ్జి రాజా1 మళ్ళీ మనింటికొచ్చేసాం. ఇంక నువ్విక్కడే వుండువు గాని. సరేనా?' అంటూ కుక్కపిల్లని ముద్దులాడుతున్న అమ్మాయిని చూస్తూ

అంతా తెల్లబోయి నుంచున్నారు.

' ఏమిట్రా అబ్బాయ్ ఈ కార్డు? ఇంట్లో అందరూ కులసాగా వున్నారా? మీ ఇంటికి తీసికెళ్ళరా నన్ను. ఇక్కడేమిటో అందరూ విచారసముద్రంలో మునిగి వున్నారు. ఎందుకో విషయం చెప్పరు.' అంది ఎనభయ్యేళ్ళ ముసలితల్లి.

' ఆ, అందరూ బాగున్నారు. అమ్మాయికి పెళ్ళి..........పెళ్ళి కుదిరింది. ఇదే మొదటి శుభకార్యం కదా, నీ కోడలికి సలహాలు చెబుదూ గాని, నాతో వచ్చెయ్ మా ఇంటికి.' అంటూ గట్టిగా అరిచినంత పని చేసి, మెళ్ళో తాళి కడుతున్నట్టుగా చూపించి ఆ చెవిటితల్లికి అర్థమయ్యేలా చెప్పేసరికి గొంతు జీరబోయి గ్లాసుడు నీళ్ళు తాగాడు.

' హాయ్ అమ్మమ్మా! మామయ్యా! అత్తయ్యా! తాతగారూ! భారతమ్మమ్మా! హాయ్ రమణీ! ఏమిటీ అందరూ ఒక్కసారిగా ఊడిపడ్డారూ? ఏమిటీ విషయం? ఏమైంది మీకు? ఏ దెయ్యాన్నో, భూతాన్నో చూసినట్టు గుడ్లప్పగించి నన్నందరూ అలా వింతగా చూస్తున్నారేమిటి? మమ్మీ ఎక్కడ? హాయ్ మమ్మీ! మన రోజీ పోయిందని చాలా దిగులు పడుతున్నావుగా? అందుకే నీకేం తెచ్చానో చూడు? ఇదుగో, బుజ్జి కుక్కపిల్లని తెచ్చాను ట్యూషను నించి వస్తూ. ఇదివరకు మా ఫ్రెండు అడిగితే రోజీ కుక్కపిల్లల్ని రెండింటిని ఇచ్చాంగా? అందులో రాజా అన్న కుక్కపిల్లని తెచ్చాను.' అంది రోజా.

ఆ కుక్కపిల్ల గమ్మున సరోజ చేతిలోంచి ఒక్క ఉదుటున దూకి భారతి ఒళ్ళో కూచుని ఆమె ఒళ్ళంతా ప్రేమగా నాలికతో నిమిరింది.

జరిగిన ఘోరాతి ఘోరమైన పొరపాటుకి నవ్వాలో, ఏడవాలో తెలియని పరిస్థితిలో అందరూ చేష్టలుడిగి నుంచున్నారు. అందరూ తేరుకుని, ' సరోజా! నువ్వు బాగున్నావా? జ్వరం తగ్గిందా?' అంటూ ఆమెని గట్టిగా పట్టుకుని ఏడ్చేసారు.

' ఆ, ఏదో మామూలు జ్వరంలే. ఏం, మమ్మీ చాలా ఎక్కువగా చేసి చెప్పేసిందా? ఆవిడకంతా కంగారే. ఆవిడ కంగారు పడి అందర్నీ కంగారు పెట్టేస్తుంది. రోజీ పోయాక ఆవిడ మనసేం బాగా లేదు. ఆ డాక్టరు ఇచ్చిన ఇంజక్షనుకి రియాక్షను వచ్చి పాపం రోజీ చచ్చిపోయింది. సతీషు, నేను కాలేజికి వెళ్ళిపోతే ఆవిడకి దాంతోనే కాలక్షేపం. అందుకే మమ్మీకి అదంటే ప్రాణం. అది పోయినప్పుడు బాగా ఏడ్చేసింది. అందుకే మమ్మీ బాధ చూడలేక దాని పిల్లనే తీసుకు వచ్చాను.'

' ఛీ, ఛీ! సరిగ్గా ఒకళ్ళ మాట ఒకళ్ళు వినిపించుకోక పోవడం మనింట్లో అందరికీ ఓ పెద్ద దురలవాటు. కుక్క చచ్చిపోతే ఏమీ లేనిదానికి ఇంత రాద్ధాంతం చేస్తారా? ఐనా, ఏమిటి భారతీ? నీ కూతురు పేరు సరోజ ఐతే రోజా అని పిలవాలా? పోనీ రోజా అని పిలుచుకుంటున్నావు, కుక్కకి కూడా రోజీ అనే పేరు పెట్టాలా, ఇంకో పేరేదీ దొరకనట్టు? మళ్ళీ ఇప్పుడు దీనికి రాజా అని పేరు పెట్టుకున్నారా? పేర్లు కొంచెం సరిగ్గా చూసుకుని పెట్టుకోనక్కర్లేదా? ఏం? ఫోన్లు చేసుకునేటప్పుడు వివరంగా మాట్లాడుకోవచ్చుగా? వడ్లగింజలో బియ్యపుగింజ! ఏమీ లేనిదానికి పుట్టినే ఇంత రాద్ధాంతం చేసారు. అనవసరంగా బోలెడు డబ్బు ఖర్చు పెట్టి ముంబై నించి ఫ్లైట్ లో కూడా వచ్చాం కదే?' అంటూ గట్టిగా అరవడం మొదలుపెట్టాడు మోహను.

' నీ పిసినారితనం పాడుగానూ! నీ ముంబై వాగుడు కట్టిపెట్టి నా మాట కొంచెం విను. ఇందులో భారతి తప్పేం లేదులేరా. అది సరిగ్గానే చెప్పింది. కంగారులో నేనే పొరపాటుగా విన్నాను.'

' మామయ్యా! నేను చెబుతానుండు. మా కాలేజిలో ముగ్గురు సరోజలున్నారు. ఒకరు సి.సరోజ, ఇద్దరు టి.సరోజలు

వున్నారు.  అందుకే ఒకర్ని సి.సరోజ అని, మరొక అమ్మాయిని టి.సరోజ అని, నన్ను రోజా అని పిలుస్తారు.  అదే ఇంట్లో కూడా అలవాటై పోయింది.  ఇంక కుక్క సంగతంటావా?  ఇంతకు ముందే ఇంకొకళ్ళ ఇంటినుంచి తెచ్చేసరికే దాని పేరు రోజీ.  అందుకని దాని పేరు మార్చడం కుదరలేదు.'

' ఐనా ఒరేయి, మంచి జరిగిందని సంతోషించక, ఆ ఏడుపు మొహం ఏమిట్రా కోపిష్టి సన్నాసీ?  బాబాయి కూతురు రత్నమాల పెళ్ళికి అందరం ఎలాగూ వెళ్ళాలి కదా?  జరిగిన పొరబాటుని పీడకలగా భావించి, ఏదీ, అందరూ హాయిగా నవ్వండి.' అంటూ వాతావరణాన్ని మార్చే ప్రయత్నం చేసింది భారతి తల్లి.

అందరూ ఎంతో సరదాగా నవ్వుతుంటే భారతి పిన్ని శ్రావణి కూడా మనసులో అనుభవించే నరకబాధని అణిచిపెట్టుకుని ఎవరికీ కనబడకుండా కళ్ళు తుడుచుకుని, పైకి మాత్రం గలగలా నవ్వేసింది.  ఆ నవ్వు వెనక దేశ సరిహద్దుల దగ్గర జరిగిన పరస్పర కాల్పుల్లో తన కొడుకు దేశం కోసం ప్రాణాలర్పించి వీరమరణం చెందాడని సంతోషించాలా, లేక జీవితమంతా గర్భశోకంతో ఆ తల్లి నరకయాతన పడాలా?

ఇంతలో భారతి శ్రావణి బుజం మీద చెయ్యి వేసి, ' పిన్నీ!  రా వెడదాం.  అందరం కలిసి హోటల్లో డిన్నర్ చేద్దాం.' అంది.

' లేదమ్మా, ఇప్పుడు మీ బాబాయ్, నేనూ కలిసి మా ఊరెళ్ళిపోతాం.  నన్ను వదిలెయ్ తల్లీ.' అంది.

' అదేమిటమ్మా?  వీరమాతవి, అమ్మాయి పెళ్ళికి నువ్వు లేకపోతే ఎలాగ?  ఏదైనా సమస్య వస్తే అందరికీ మంచి సలహాలిస్తూ, సందడి చేస్తూ సరదాగా కబుర్లు చెబుతూ వుండే నువ్వుంటే మాకు ఎంతో ధైర్యం.  నువ్వే పెళ్ళికి ముఖ్యంగా వుండాలి.' అన్నాడు భారతి బాబాయ్.

' ఏమిట్రా అబ్బాయ్!  పొద్దుట్నించీ ఏమిటో అందరూ ఎంతో బాధ పడిపోతున్నారు, ఏడుస్తున్నారు, కాసేపేదో గొడవ పడుతున్నారు, ఇప్పుడందరూ ఎంతో ఆనందంగా నవ్వుకుంటున్నారు?  విషయం ఏమిటో చెప్పరా.' అంటూ ఆదుర్దాగా అడిగింది కొడుకుని ఆ బ్రహ్మచెమిటి ముసలితల్లి.

ఆమెకేమని చెప్పాలో, ఎలా చెప్పాలో అర్థం కాక కోడల్ని అడగమన్నాడు భారతి తండ్రి.

కోడల్ని అడిగితే కొడుకు మోహనుకి అప్పజెప్పింది.

' ఏమిరా, ఏమిటీ విషయం?  నువ్వయినా చెప్పు నాయనా.  నాకు కంగారుగా వుంది.'

' నానమ్మా, నీకు ఏం చెప్పినా వినపడి చావదు.  చెవిలో పెట్టుకునే మిషను కొన్నాను.  పెట్టుకోవచ్చుగా?'

' ఆ...అవున్రా.  ఆ మాయదారి బట్టల మిషనోటి కొని పడేసావు.  అందరూ బట్టలు చేత్తో ఉతకటం మానేసి, ఆ మిషన్లో పడేస్తున్నారు.  అందుకే మరకలు పోక చీరిట్లా ఏడిసింది.  ఏమైనా చేత్తో ఉతికినట్టుంటాయా?  ఈ మిషన్లొచ్చాక బాగా బద్ధకాలు పెరిగిపోతున్నాయనుకో.  పనులు చేయడం మానేస్తున్నారు.  ఐనా...అసలు విషయం ఏమిటో చెప్పకా....ఇప్పుడు బట్టలమిషను గొడవెందుకూ....అసలే కంగారు పడి చస్తూంటే?'

' అమ్మా, మీరు చేసిన నిర్వాకానికి నానమ్మను కూడా వెంటేసుకు రావాలా?'

' అమ్మో! ఆవిడ్ని తీసుకురాకపోతే ఊరుకుంటుందట్రా? నా ప్రాణాలు తోడేయదూ? ఆమె దెప్పుళ్ళు పడేకంటే తీసుకురావడమే మేలు. భారతిని చూసొస్తా, ఇంటో జాగ్రత్తగా వుండండి అంటే, నాకూ భారతిని చూడాలనుంది అంటూ బయలుదేరింది. పైగా ఈ వయసులో కూడా ప్రయాణమంటే చాలు, ఉరకలేస్తూ తయారవుతుంది. ఏమే శ్రావణీ! ఆవిడకి నువ్వే ఎలాగో చెప్పమ్మా, మావల్ల కాదు గానీ.......' అంటూ శ్రావణికి అప్పజెప్పింది భారతి తల్లి.

' అమ్మా శ్రావణీ! నువ్వన్నా చెప్పమ్మా ఏమైందో.'

శ్రావణి శాయశక్తులా కంఠాన్నంతా విప్పి, ఆవిడకి వినబడేలా, సరిగ్గా అర్థమయ్యేలా గొంతు చించుకుని చెప్పసాగింది.

' భారతి కొడుకు సతీష్ వున్నాడు కదా? వాడు అగ్రికల్చరల్ బి.ఎస్.సి. చదువుతున్నాడు కదా? అంటే వ్యవసాయానికి సంబంధించిన చదువన్నమాట.'

' ఇప్పుడు వాడి చదువు గొడవెందుకు? నేనడిగిన దానికి సమాధానం చెప్పక?'

' ఊ, అదే చెబుతున్నా వినండి. వాడు వ్యవసాయ శాస్త్రం చదువుతున్నాడు కదా? వడ్లగింజల్లో బియ్యపుగింజలుంటాయని తెలుసుకున్నాడు. అందుకే ప్రాక్టికల్ గా చూద్దామమని......... వడ్లగింజలన్నీ ఒలిచి బియ్యంగింజలు తీస్తున్నాడు.'

' ఈమాత్రం దానికి అంతలా నవ్వుతారెందుకు మరి? వాడు చదువుకుని వడ్లగింజల్లో బియ్యపుగింజలుంటాయని తెలుసుకున్నాడు. అప్పుడంటే మనం అనుభవంతో తెలుసుకున్నాం. పూర్వం వడ్లు దంచి తీసిన ఆ దంపుడుబియ్యంతోనే కదా, అన్నం వండుకునే వాళ్ళం? అప్పట్లో మూడు నెలలకోసారి పనివాళ్ళు వచ్చి గాదెలో ధాన్యం తీసి, వడ్లు దంచి బియ్యం చేసేవారు. ఆ దంపుడుబియ్యంతో వండిన అన్నం ఎంతో రుచిగాను, బలవర్ధకంగాను వుండేది. అందుకే ఎనభై ఏళ్ళు వచ్చినా నేనెంత బలంగా వున్నానో చూడు? కాళ్ళనెప్పులు, చత్వారాలు ఏవీ లేవు నాకు. మీరూ వున్నారు, ఎందుకూ? నువ్వు, నీ అక్క కాస్త పని చేసి కాళ్ళు నెప్పి, నడుం నెప్పి అంటూ మూలుగుతారు. ఇహ సతీష్ గాడితో సహా మీకందరికీ ఇప్పట్నించే కళ్ళజోళ్ళు! అది సరే, పొద్దుట్నించీ ఒకటే ఏడుస్తున్నారెందుకు మరి?' అని ఆవిడ మళ్ళీ సందేహం వ్యక్తం చేసింది.

మళ్ళీ ఆవిడకి ఏం సమాధానం చెప్పాలా అనుకుంటూ, ' అదా.........అదీ....అదీ....ఆ....సరోజ కాలేజికి వెళ్ళి ఇంకా రాలేదని కంగారు పడుతున్నారు అందరూ. ఈలోగా మీ రెండో అబ్బాయిగారింటి కెళ్ళిందిట. అందుకే ఇద్దరూ ఆటోలో కలిసి వచ్చారు.'

' ఏమిటీ, కుక్కపిల్లని కొనడానికి వెళ్ళి ఇంత లేటయిందా? అవున్లే, ఇంట్లో కుక్క వుంటే మంచిదే. దొంగల భయం వుండదు. బుజ్జిముండ, తెల్లగా, ముద్దుగా బాగుంది.' అంటూ ఆవిడకి ఇంకోలా వినిపించి అంది ఆ చెవిటితల్లి.

ఇంక ఆవిడతో మాట్లాడలేక దగ్గొస్తుంటే, ' ఇదిగో పిన్నీ! అమోఘమైన నీ సమయస్ఫూర్తికి మెచ్చితిని. ఇప్పటికే బాగా అలిసిపోయావు. ఈ కూల్ డ్రింక్ తాగు.' అంటూ రమణి కూల్ డ్రింక్ అందించింది.

ఈలోగా టి.వి.లో ' బ్రేకింగ్ న్యూస్ ' అంటూ యాంకరు చెబుతోంది.

' మొన్న రోజా అనే కాలేజి అమ్మాయి జ్వరం వస్తే డాక్టరు ఇచ్చిన ఇంజక్షనుకి రియాక్షను వచ్చి చనిపోయిందని

పొరబాటుగా చెప్పినందుకు చింతిస్తున్నాం. ఇప్పుడు మా విలేఖరి అందించిన వివరాల ప్రకారం, పోయింది అమ్మాయి కాదు, పెంపుడు కుక్క. ఆ కుక్క పేరు రోజీ. దానికి రియాక్షను వచ్చి చనిపోయింది.'

అందరూ ఆ వార్త విని అవాక్కయ్యారు.

సరోజకి అప్పుడు అర్థమయింది వీళ్ళంతా ఎందుకొచ్చారో.

తరువాత రత్నమాల పెళ్ళి వైభవంగా జరిగింది.

******************************



వాహిని పాఠకులందరికీ విజయదశమి పర్వదిన శుభాకాంక్షలు

# ఉపాధ్యాయుడు

- శ్రీమతి శ్రీధర ఉషాశ్రీదేవి, సిడ్నీ

జగత్తున ప్రతీ చరాచరమూ|
నా పాలిట ఓ ఉపాధ్యాయుడే|
భావించగలిగితే నేర్వడం తేలికే|
ప్రతీ దినమూ ఓ పాఠ్యాంశమే|
ఒడుదుడుకులే లెక్కల సూత్రాలు|
ఉదయాకాశం లో జీవిత సిద్ధాంతాలు|
చీకటి కారు మబ్బులే కఠిన సత్యాలు|
పగలు తర్వాతి రాత్రే ఓ చిన్ని విరామం|
విధిలీలకి సన్నద్ధమే పరీక్షా సమయం|
అపజయమెరుగని స్థిర జీవనం|
సాధించాలి నే నిత్య విద్యార్థినై, జీవితాన్వేషినై||

❖❖❖❖❖




❖❖❖❖❖

# గుండెనింపేది మాట గుండెకోసేదీ మాటే

-శ్రీమతి తమిరిశ జానకి, హైద్రాబాద్

" జీవితంలో పెను మార్పు సంభవించడానికి ఏదో చాలా పెద్ద కారణం ఉండాల్సిన ఆవశ్యకత లేదు. ఒక చిన్న మాట గానీ చిన్న సందర్భంగానీ ఏదో అతిమామూలు సంఘటన గానీ జీవితాన్ని మారిస్తే ఆశ్చర్యపోనక్కర్లేదు." విఠల్ గొంతులో సన్నని జీర ధ్వనించింది.

ఆ మాటలకి కాశీపతి వింతగా చూశాడు. పాణి మాత్రం స్నేహితుడు ఏంచెప్పబోతున్నాడో చెప్పనీ అన్నట్టుగా తల తిప్పకుండా చేతిలో ఉన్న దినపత్రికలోకే చూస్తూ కూచున్నాడు.

స్నేహితులు ముగ్గురూ పార్కులో కలుసుకున్నారు ఎప్పటిలాగే. ఒకప్పుడు అక్కడే ఏర్పడ్డ స్నేహం వారిది. అలాగే కొనసాగుతోంది. ఒకరి గురించి ఒకరికి పెద్దగా ఏమీ తెలియదు. కూచున్న కాసేపూ రాష్ట్ర రాజకీయాలూ దేశ రాజకీయాలూ మాట్లాడుకుని ఇళ్ళకి వెళ్ళిపోతుంటారు. కుటుంబవిషయాల గురించి ఆరాలు తీసే ఆసక్తి ఎవరికీ లేదు.

ఒక్క క్షణమాగి కాశీపతి అడగకుండా ఉండలేకపోయాడు " నువ్వన్నదానికి కారణం ఎవరి జీవితంలోనో నువ్వు చూసి ఉంటావు కదా ? "

ఔను అన్నట్టుగా తల ఊపాడు విఠల్.

బడికి సెలవురోజు అయినప్పుడల్లా తల్లితో కూడా వెంటపడి ఆమె పనిచేసే ఇళ్ళకి తనూ వెళ్ళేవాడు రంగడు. అక్కడికీ " నువ్వు పోయి ఆడుకోరా పో " అంటూనే ఉంటుంది సత్తెమ్మ. వినిపించుకోడు. ఇంట్లోనూ ఇంకెవరూ లేరు. తండ్రి పోయి చాలా రోజులయ్యింది. తోడబుట్టినవాళ్ళూ లేరు. వేరే పిల్లలతో ఆడుకుంటూనే ఉండేవాడుగానీ తల్లి పనిలోకి వెళ్ళే సమయాల్లో ఆమెతో కూడా తిరగడం ఇష్టం.

ఒకరోజు కాంతమ్మగారింట్లో పని పూర్తి అయిపోయాక " అత్యవసరంగా ఓ యాభై రూపాయిలు కావాలి ఇవ్వండమ్మా . ఒకటోతేదీ జీతంలో ఆ యాభయ్యి తగ్గించుకోండని " తల్లి ఆవిడని బతిమాలుతుంటే పక్కనే ఉన్నాడు రంగడు.

" ఇప్పుడు నా దగ్గిరెక్కడున్నాయి సత్తెమ్మా ? మా ఆయన్ని అడిగానంటే ఇంతెత్తున లేస్తారిప్పుడు. నెలాఖరు రోజుల్లో నోరుమూసుక్కూచోమంటారు. రాత్రి నించీ తలనెప్పిగా ఉందినాకు. భరించలేకపోతున్నాను. ఓ తలనెప్పి మాత్ర కొని వేసుకుందామంటే చేతిలో ఒక్క రూపాయి లేదు నా దగ్గిర. నేనెవరితో చెప్పుకోను. ఆయనగారి సంగతి నీకు తెలియనిదా ముక్కుమీదుంటుంది కోపం. నీకు నెలాఖరులోనే వస్తాయి ఎక్కడ లేని రోగాలూ అంటూ విసుక్కున్నారు నెల్లాళ్ళకిందట ఒకసారి. "

"నిజమే అమ్మగారూ. మీరు మాత్రం ఏం చేస్తారు ? "బయటకి నడిచింది సత్తెమ్మ.

అమ్మా నువ్వు పో ఇంటికి. నేను కాస్తయినాక వొస్తా. ఆ ఎదురుగా బడి దగ్గిర రాములు వాళ్ళతో ఆడుకునొస్తా అంటూ అక్కడే ఆగిపోయాడు రంగడు. సరేనంటూ చకచకా వెనకవీధిలో తను పనిచెయ్యాల్సిన ఇంటికి దారి తీసింది సత్తెమ్మ.

మెల్లిగా లోపలికి వెళ్ళి వంటింట్లో ఏదో పనిలో ఉన్న కాంతమ్మగారిని పిలిచాడు రంగడు.

" ఏవిట్రా మళ్ళీ పంపించిందా మీ అమ్మ ? నాదగ్గిర లేదని చెప్పానుగా ! "
" కాదమ్మా ! నిన్న పొద్దున్న మా పిన్నమ్మ వచ్చినప్పుడు చాకిలేట్ కొనుక్కోమని రూపాయిచ్చింది నాకు. మీకు తలనెప్పి మాత్ర కొనుక్కోండమ్మా ! " జేబులోంచి రూపాయి బిళ్ల తీసి ఇవ్వబోయాడు.

తెల్లబోయి చూసింది కాంతమ్మ. మొదట అసలు తన కళ్ళని తన చెవులని తనే నమ్మలేకపోయింది. కళ్ళు చెమ్మగిల్లాయి. చటుక్కున రంగడి చెయ్యి పుచ్చుకుని దగ్గిరకి తీసుకుంది. ఈసారి తెల్లబోవటం రంగడి వంతయ్యింది.

" మా అమ్మకోసారి తలనెప్పి వచ్చినప్పుడు సాయంత్రానికి జరం కూడా వచ్చేసింది. మీక్కూడా అలా అవుతుందేమో అని " భయంభయంగా చూశాడు ఆవిడ వంక.
వాడి మొహంలోకే చూస్తూ ఉండిపోయిన కాంతమ్మకి ఆలోచనలు సుళ్ళు తిరుగుతున్నాయి మనసులో. ఎంత మంచి పిల్లాడు వీడు. తనకే పిల్లలుంటే ఈ పాటికి ఈ వయసు మనవడో మనవరాలో ఉండేవారు కదా ! నాకు భగవంతుడిచ్చిన మనవడు వీడు. ఆ తలంపుతో ఆనందం నిండిపోయింది గుండె నిండా.

రెండుమూడురోజులు ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చి అప్పుడు భర్తతో చెప్పింది తన ఆలోచన.

ఏ కళనున్నాడో గానీ ఒప్పుకున్నాడు సంజీవరావు. తనని ఒప్పించేందుకు భార్య చెప్పిన విధానం నచ్చింది. రంగడిని మంచి బడిలో చేర్పించి పెద్ద చదువులు చెప్పించి వాడిని వృద్ధిలోకి తీసుకొచ్చే బాధ్యత స్వీకరించారు దంపతులు.

రంగడు అన్న ఒక్క మాట " తన దగ్గిరున్న రూపాయి తీసుకుని తలనెప్పి మాత్ర కొనుక్కోమని అన్న ఆ మాట " వినడానికి చిన్నమాటే కానీ రంగడి జీవితానికి వన్నె తెచ్చింది.

రంగుల స్వప్నాలు నిజం చేసింది. రంగడి మనసులో ఆనందాలు నింపింది. ఇంజనీర్ అయ్యాడు.

ఉద్యోగం దొరికిన ఊరు వచ్చి చేరాడు . స్థిరపడ్డాడు బాగానే.
వాడికి పెళ్ళి చెయ్యాలి సత్తెమ్మా ఘనంగా జరిపిస్తాను. మంచి సంబంధం చూస్తాను అంటూ మురిసిపోయే కాంతమ్మని చూస్తే కళ్ళముందు దేవత తిరుగాడుతున్నట్టే అనిపించేది సత్తెమ్మకి.

కన్నతల్లికంటే పెంచిన తల్లి ప్రేమ గొప్పదంటారు . మిమ్మల్ని చూస్తే అది నిజమని ఎవరైనా ఒప్పుకుంటారమ్మా. మనవడిలా కన్నకొడుకులా రెండురకాలుగానూ ప్రేమ చూపిస్తూ పెంచి పెద్దచేసి వాడిమీదే ప్రాణమంతా పెట్టుకున్నారు మీరు అంటూ మనస్ఫూర్తిగా చేతులు జోడిస్తూ ఉండే సత్తెమ్మని వారిస్తూ ఉంటుంది కాంతమ్మ తనని ఆకాశానికి ఎత్తెయ్యద్దని.

ఒక చిన్నమాట గుండెని నింపగలిగినట్టే ఒక చిన్నమాట గుండెకోత కొయ్యగలదు.

అదే విధి ఆడే వింత నాటకం.

అసలు అలాంటి రోజొకటి వస్తుందని గానీ అలాంటి మాట తను వినవలసి వస్తుందని గానీ కల్లో కూడా ఊహించలేని కాంతమ్మ గుండెకోతకి గురి అయ్యింది.

నాలుగురోజులు సెలవులో వచ్చిన రంగడికి నవకాయపిండివంటలతో బోజనం తినిపించింది కాంతమ్మ. ఆమాటా ఈమాటా చెప్పుకుంటున్నప్పుడు అమ్మగారికి నేను జీవితాంతం రుణపడి ఉంటానురా రంగడూ అంది సత్తెమ్మ అంతకంటే కృతజ్ఞత ఎలా చెప్పుకోవాలో తెలియక. "ఆ అమ్మగారికి పిల్లలు లేరు కాబట్టి కదా ? ఉంటే నన్ను పెంచి పెద్ద చేసేవారా ? " వెంటనే రంగడి నోటినించి వచ్చిన ఆ మాట అనుకోకుండా వచ్చినదా కావాలనే అనాలని అన్నదా మనసులో ఏమూలో

ఆ రకమైన ఆలోచన లేకపోతే అంటాడా అంతమాట ?

ఆ వ్యాఖ్యలో నిజం దాగి ఉండచ్చు కానీ పిల్లలు లేని దంపతులందరూ ఈ రకంగా చేస్తున్నారా ?

అది ఎందుకు ఆలోచించలేకపోయాడు మనసనే అద్దం ముక్కలవడానికి ఒక బండరాయితో పనిలేదు. ఒక్క చిన్నమాట చాలు.

ఆ మాట కాంతమ్మని మూగదాన్ని చేసింది. ఆ రోజునించీ ఆవిడకి ఏకాంతమే స్నేహపాత్రమైంది.


రంగడు కూడా చాలా మనోవేదన అనుభవిస్తున్నాడు తన తప్పు తెలుసుకుని. కానీ ఎలా క్షమాపణ కోరుకోవాలో తెలియట్లేదు.

" అంతా విన్నాక నాకు ఏమనిపిస్తోందంటే ఆ రంగడిని కాంతమ్మగారి దగ్గిరకి తీసుకెళ్ళి మనందరం కూడా రంగడిని క్షమించమని ఆవిడని వేడుకుందామా అనిపిస్తోంది. ఆవిడ మనస్తాపాన్ని మనం పోగొట్టే ప్రయత్నం చేద్దామా అనిపిస్తోంది. " పాణి తన అభిప్రాయం చెప్పాడు. ఔనన్నాడు కాశీపతి.

విఠల్ కళ్ళల్లో మెరుపు మొహంలో ఆనందం కొట్టవచ్చినట్టు కనిపించాయి. వెంటనే అన్నాడు " అయితే పదండి మా ఊరెళ్దాం. "

"అక్కడున్నాడా రంగడు? " అడిగాడు పాణి.

"రంగడు మీ ఎదురుగానే ఉన్నాడు. కాంతమ్మగారు నా పెంపుడుతల్లి అక్కడున్నారు. నా పూర్తిపేరు పాండురంగవిఠల్. ఆ పేరు మా తాత పెట్టాడు. మా ఊళ్ళో నన్ను అందరూ రంగడనే అంటారు."



# తెలుగు అసోసియేషన్, సిడ్నీ
# అక్టోబరు 2018

Computed according to Druk Siddhantham with Chitra Paksha Ayanamsa. Tidhi and Nakshtra are finishing times and Varjyam is start and finish times in Australian Eastern Daylight Saving Time (AEDT)

## OCTOBER 2018


**Sri Vilambi Bhadrapada Ba Shasti**
**Aasweeja Ba Sapthami**

Su – Suddha Ba – Bahula/Krishna Va – Varjyam
P – Purva U – Uttara R – Raahu Kaalam
Full – Thidhi or Nakshtra spread over midnight to midnight (24 hrs) & are applicable in NSW ACT VIC

**Panchanga Kartas: Neti Sivaramakrishna Sastry (Sydney) & Karra Bhaskara Sarma (Melbourne)**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| **SUN**<br>R - 16:30 to 18:30 | **Festivals & Holidays**<br>1 – Labour Day (NSW)<br>10 – Navaratri<br>17 – Durgastami<br>18 – Maharnavami<br>19 – Vijaya Dasami | **7**<br>Ba Triodasi 19:29<br>Pubba 20:50<br>Va 6: 6 to 7:35 ;<br>**AEDT starts** | **14**<br>Su Panchami 11:56<br>Jyesta 18:45<br>Varjyam Nil | **21**<br>Su Ekadasi 1:25<br>Satabhisham 11:15<br>Va 18:10 to 19:54 | **28**<br>Ba Thadiya 0: 3<br>Ba Chavithi 22:13<br>Rohini 12:52<br>Va 5:11 to 6:43<br>Va 18:12 to 19:44 |
| **MON**<br>R - 7:30 to 9:30 | **1**<br>Ba Shasti 10: 7<br>Rohini 6:11<br>Va 11:35 to 13: 8 | **8**<br>Ba Chaturdasi 16:57<br>Uttara 19: 2<br>Va 3:30 to 4:58 | **15**<br>Su Shasti 13:34<br>Moola 21: 9<br>Va 19:23 to 21: 9 | **22**<br>Su Dwadasi 2:57<br>P.Bhadra 13:10<br>Va 23:14 to 0:55 | **29**<br>Ba Panchami 20:23<br>Mrugasira 11:43<br>Va 19:41 to 21:13 |
| **TUE**<br>R - 15:00 to 16:30 | **2**<br>Ba Sapthami 8:34<br>Mrugasira 5:20<br>Va 13:21 to 14:52 | **●9**<br>Ba Amavasya 14:45<br>Hasta 17:36<br>Va 2:56 to 4:26 | **16**<br>Su Sapthami 15:43<br>P.Ashadha 23:56<br>Va 7:52 to 9:39 | **23**<br>Su Triodasi 3:46<br>U.Bhadra 14:19<br>Varjyam Nil | **30**<br>Ba Shasti 18:30<br>Arudra 10:30<br>Va 21:55 to 23:26 |
| **WED**<br>R - 12:00 to 13:30 | **3**<br>Ba Astami 6:41<br>Arudra 4:13<br>Va 15:36 to 17: 6 | **10** Aasweejam<br>Su Padyami 12:48<br>Chitra 16:30<br>Va 1:14 to 2:45<br>Va 21:58 to 23:32 | **17**<br>Su Astami 18:21<br>U.Ashadha Full<br>Va 8:57 to 10:45 | **24**<br>Su Chaturdasi 4: 7<br>Revathi 14:53<br>Va 2:36 to 4:14 | **31**<br>Ba Sapthami 16:36<br>Punarvasu 9:20<br>Va 16:54 to 18:25 |
| **THU**<br>R - 13:30 to 15:00 | **4**<br>Ba Navami 4:39<br>Punarvasu 2:58<br>Va 10:26 to 11:55 | **11**<br>Su Vidiya 11:30<br>Swathi 15:56<br>Va 21:36 to 23:13 | **18**<br>Su Navami 20:53<br>U.Ashadha 2:58<br>Va 7:30 to 9:18 | **●25**<br>Su Poornima 3:40<br>Aswini 15: 0<br>Va 10:59 to 12:35 | **Sydney**<br>Sun Rise Set<br>1 6:33 18:56<br>8 6:24 19:01<br>15 6:15 19:07<br>22 6:06 19:13<br>29 5:59 19:19 |
| **FRI**<br>R - 10:30 to 12:00 | **5**<br>Ba Dasami 2:17<br>Ba Ekadasi 23:46<br>Pushyami 1:21<br>Aslesha 23:34<br>Va 13:12 to 14:41 | **12**<br>Su Thadiya 10:55<br>Visakha 16:12<br>Va 20:21 to 22: 1 | **19**<br>Su Dasami 23:23<br>Sravanam 6: 7<br>Va 10:35 to 12:22 | **26**<br>Ba Padyami 2:53<br>Bharani 14:33<br>Va 0:25 to 2: 0 | **Melbourne**<br>Sun Rise Set<br>1 6:57 19:23<br>8 6:46 19:29<br>15 6:36 19:36<br>22 6:26 19:43<br>29 6:18 19:50 |
| **SAT**<br>R - 09:00 to 10:30 | **6**<br>Ba Dwadasi 21: 8<br>Makha 21:45<br>Va 10:39 to 12: 8 | **13**<br>Su Chavithi 10:56<br>Anuradha 17: 6<br>Va 23: 5 to 0:47 | **20**<br>Su Ekadasi Full<br>Dhanista 8:55<br>Va 16:49 to 18:34 | **27**<br>Ba Vidiya 1:36<br>Kruthika 13:47<br>Va 2:10 to 3:43 | **School Holidays**<br>NSW - 01 Oct to 08 Oct<br>VIC - 01 Oct to 08 Oct<br>AEST Ends on Saturday, 06 October |

saranagatha deenarta paritrana parayane sarvasyarthi hare devi narayani namostuthe |
sarvaswarupe sarvese sarva sakthi samanvithe bhayebhyasthrahino devi durge devi namostuthe ||


AVI
AUSTRALASIAN VAULTING INDUSTRIES
SAFE DEPOSIT BOXES
Largest & Most Secure Vault
In Western Sydney
Affordable (from$22pm) - Complimentary Insurance ($10k free)
Eyelock Biometrics - Unlimited Access - 10 years Experience
VISIT US FOR A TOUR OF THE VAULT
H145, 28 Lexington Dr
BELLA VISTA
02 8326 7907
www.avivaults.com.au


Apex
Dental Centre
Gentle, caring, quality dentistry
FREE
Initial
Consultation*
✓ General & preventative care
✓ Complete family care
✓ Cosmetic dentistry
✓ Gum disease and bad breath
✓ Crowns & Bridges
✓ Implants
✓ Full and partial dentures
* For non health fund members and no gap for health fund members.
We have Hindi, Telugu, Kannada, Marathi, Gujrati speaking dentists
FOUR CONVENIENT LOCATIONS
BAULKHAM HILLS
Suite 110, 10 Century Cct
Tel: 8850 4525
LIVERPOOL
Suite 4,61 Moore St
Tel: 9602 7815
QUAKERS HILL
206 Farnham Rd
Tel: 9626 5553
WENTWORTHVILLE
31/15-17 Lane St
Tel: 98964949
CALL TODAY FOR AN APPOINTMENT 1300 APEX DENTAL
www.apexdentalcentre.com.au

WESTMEAD
DOCTORS



## GENERAL PRACTICE

Telugu and
Hindi speaking
Female GPs
Male GPs

## ALLIED HEALTH

Psychologist
Physiotherapist
Podiatrist
Dietitian

## SPECIALISTS

Paediatricians
Adult Physician
Geriatrician
Cardiologist

## ONSITE PATHOLOGY

**Shop 6, Coles Complex**
**29-33 Darcy Road**
**WESTMEAD**

PH: 9687 4000
WESTMEADDOCTORS.COM.AU

Open 7 days

BULK BILLING AVAILABLE

**CENTRAL EQUITY**

*Wishes You A Happy Diwali & A Healthy & Prosperous Year!*

# MELBOURNE

## PROPERTY EXPO IN SYDNEY • 1 - 4 NOV

### RYDGES WORLD SQUARE HOTEL • 389 PITT ST

**FOCUS**
MELBOURNE

## NEW RELEASE!

**BRAND NEW INNER CITY APARTMENTS FOR SALE**

BUY DIRECT *from* AUSTRALIAN OWNED DEVELOPER




**Prime Inner City Location**
In the heart of Melbourne's Arts precinct, walk to Melbourne CBD, Crown Entertainment Complex, Royal Botanic Gardens, Flinders Street Station, restaurants, cafés, trains, trams & more.
Exclusive resident facilities.
**Low Owners Corporation Fees (Strata Fees)**

**1 bed** from **$489,000***
**2 beds** from **$669,000***
**3 beds** from **$899,000***

## PLUS: MELBOURNE PROPERTY INFO SESSIONS

Free 45 minute Presentations • Up to 3 Sessions Daily • Limited Seats • **BOOKINGS ESSENTIAL**


*Photo taken at a recently completed Central Equity housing estate.*

**"How to buy, lease & manage a Melbourne property while living in NSW"**

- Melbourne, the capital of Victoria, has just reached 5 million people and is growing twice as fast as the rest of Australia.
- Why Victoria is the "Nation's Economic Powerhouse" with the highest annual economic growth rate of any state.
- How to buy with just 10% initial deposit and fixed price contract.
- 'One-stop-shop' property management services.

**Plus: Major Bank in Attendance!**

**PLUS:** Brand New Melbourne House & Land from **$448,000*** **Prices as at 3/10/2018, until sold.*

**BOOK: 1800 445 520**
Multilingual staff available, many Indian languages spoken
**melbournepropertyshow.com**

**CENTRAL EQUITY** 30TH YEAR CELEBRATION
AWARD-WINNING MELBOURNE DEVELOPER
*OVER 75 PROJECTS DELIVERED AS PROMISED*